# మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి నివాళులర్పించిన పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి



నెల్లూరు,ఏప్రిల్ 11,(నవభూమి):: మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో సామాజిక సంస్కర్త, బీసీల ఆరాధ్య దైవం మహాత్మ జ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకొని.. పూలే చిత్రపటానికి వైఎస్ఆర్సిపి జిల్లా బీసీ నాయకులతో కలిసి.. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు సిటీ ఇంచార్జ్, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా బీసీల అభ్యున్నతికి,మహిళా విద్యావ్యాప్తికి పూలే చేసిన కృషిని గుర్తు చేసుకున్నారు.ఈ సందర్భంగా చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలతో కలిసి.. జ్యోతిరావు పూలే జయంతి కార్యక్రమం జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు.బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి జ్యోతిరావు పూలే చేసిన కృషి ఎనలేనిదని కొనియాడారు.పూలే చేసిన కృషి ఫలితంగా ఈరోజు సమాజంలో బీసీ వర్గాల ప్రజలు ప్రతి ఒక్కరూ.. స్వేచ్ఛ,సమానత్వంతో అన్ని హక్కులు పొందుతూ సమాజంలో ఎంతో సంతోషంగా ఉన్నారని తెలిపారు.అదే స్ఫూర్తితో వైయస్ జగన్మోహన్ రెడ్డి నా ఎస్టీ,నా ఎస్సీ,నా బీసీ,నా మైనారిటీ అని వారందరినీ ముందుకు తీసుకురావాలని ఆలోచనతో అనేక సంక్షేమ ఫలాలు అందించిన విషయం ప్రజలందరికీ తెలిసిందేనన్నారు.వైఎస్ జగన్మోహన్ రెడ్డి సారధ్యంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ద్వారా మరింత మెరుగ్గా బడుగు బలహీన వర్గాల ప్రజలకు సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు..

## అవాంఛనీయ సంఘటన జరగకుండా సీసీ కెమెరాల ఏర్పాటు





బాపట్ల-నవభూమి: పట్టణంలోని భావనారాయణ స్వామి గుడి పరిస రాలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగ కుండా పర్యవేక్షించేందుకు అలాగే ట్రాఫిక్ ర దీని పరిశీలించేందుకు పట్టణ సీఐ రాంబాబు ఆధ్వర్యంలో రెండు సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు.

## అంగన్వాడిలో పోషణ పక్వాడ కార్యక్రమం






దెందులూరు ఏప్రిల్ 11 నవభూమి :పోషన్ పక్వాడ కార్యక్రమానికి సంబంధించి 1000రోజుల ప్రాముఖ్యత థీమ్ లో భాగంగా ఐసిడిఎస్ పెదపాడు ప్రాజెక్టు పరిధిలో గల దెందులూరు మండలం పోతునూరు సెక్టార్ సింగవరం, కోడ్ నెంబర్-166 అంగన్వాడీ కేంద్రంలో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో పరిశుభ్రత పై శిశువులకు ఇన్ఫెక్షన్ రాకుండా తల్లులకు అవగాహన కార్యక్రమం మరియు కౌమరదశలో ఉన్న వారు, గర్భవతులకు రక్త హీనత గురించి అవగహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది, కార్యక్రమానికి సెక్టార్ సూపర్వైజర్ శ్రీదేవి, అంగన్వాడీ కార్యకర్త మల్లేశ్వరి, సహాయకులు రమాదేవి, గర్భవతులు,బాలింతలు, కిషోరబాలికలు, పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి



దెందులూరు ఏప్రిల్ 11 ఏప్రిల్ నవభూమి :మహాత్మజ్యోతిరావు పూలే 198వజయంతి శుభాకాంక్షలుతెలియజే సీన దళిత సేన వ్యవస్థాపక అధ్యక్షులు జిజ్జువరపు రవి ప్రకాష్ దళిత సేన రాష్ట్ర కార్యాలయం ఏలూరులో మహాత్మ జ్యోతిరావు పూలే 198 వ జయంతి సందర్భంగా దళిత సేన వ్యవస్థాపక అధ్యక్షులు జిజ్జువరపు రవి ప్రకాష్ మరియు దళిత సేన ఏలూరు జిల్లా ఉపాధ్యక్షులు బిసి సెల్ నాయకులు తూరాక రాంబాబు జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల అలంకరణ చేసి బడుగు బలహీన వర్గాల ప్రజానీకానికి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా రవి ప్రకాష్ మాట్లాడుతూ భారతదేశంలోని మొట్టమొదటి కుల వివక్ష నిర్మూలనకు కృషి చేసిన గొప్ప యోధుడు మరియు బడుగు బలహీన వర్గాల వారిని విద్యావంతులుగా చైతన్య పరచటానికి మరియు మహిళలకు విద్యను అందించడానికి మొట్టమొదటిగా పాఠశాలను ఏర్పాటుకు కృషి చేసిన కృషివలుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని పేర్కొన్నారు అదేవిధంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కూడా జ్యోతిరావు పూలే తన గురువుగా ప్రకటించుకున్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు కావున ప్రతి ఒక్కరు జ్యోతిరావు పూలే గారి యొక్క ఆశయ సాధన కొరకు పనిచేయాలని రవి ప్రకాష్ పిలుపునిచ్చారు అనంతరం ఏలూరు నగరంలోని ఓవర్ బ్రిడ్జి ప్రక్కన గల జ్యోతిరావు పూలే విగ్రహానికి రవి ప్రకాష్ మరియు దళిత సేన ఏలూరు జిల్లా ఉపాధ్యక్షులు తూరాక రాంబాబు పూల అలంకరణ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేసిన ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ



అనంత పురం ఏప్రిల్ 11 నవభూమి : అనంత పురం నగరం లోని ఎంపీ క్యాంప్ కార్యాలయం, తాళ్లకేర గ్రామం గుమ్మగట్ట మండలం చెందిన పీ.సరస్వతి కి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైద్య సహాయం కింద రూపాయలు 81,000 /- చెక్కును అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ తన క్యాంప్ కార్యాలయంలో అందజేయడం జరిగింది.ఎంపీ మాట్లాడుతూ పేద ప్రజలకు వైద్య ఖర్చులను ఆర్థిక సహాయం చేయడం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గ గొప్పతనం అని తెలియజేశారు. సరస్వతి , కుటుంబ సభ్యులు తమకు ఆర్థికంగా ఆదుకున్నటువంటి ముఖ్యమంత్రి కి, పార్లమెంట్ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసుకున్నారు. ఆర్థిక సహాయం పేద ప్రజలకు కొండంత అండగా నిలుస్తుందని గ్రామస్తులు తెలియజేశారు.

## అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం

# జీవితాన్ని ధారపోసిన మహనీయుడు మహాత్మ జ్యోతిబా పూలే

◆ అనంతపురం పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ ◆ మహాత్మ జ్యోతిబా పూలే బాటలో మనమందరం పయనించాలి

◆ జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్




**అనంతపురం బ్యూరో ఏప్రిల్ 11: నవభూమి** :అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం జీవితాన్ని ధారపోసిన మహనీయుడు మహాత్మ జ్యోతిరావు పూలే అడుగుజాడలే స్ఫూర్తిగా పయనించాలని అనంతపురం పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవన్ లో మహాత్మ జ్యోతిబా పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ మహనీయుని చిత్రపటానికి పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, డిఆర్ఓ ఏ.మలోల అధికారులు, వివిధ బిసి సంఘ నాయకులు, ప్రతినిధులు జ్యోతి ప్రజ్వలన చేసి పూలమాల, పుష్పాలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. మహిళలు చదువుకుంటే వారి కుటుంబము బాగుంటుందని, సమాజం,దేశంబాగుంటుందని, అప్పటిలోనే స్త్రీ విద్య అవసరాన్ని గుర్తించి మహిళల కోసం ఓ ప్రత్యేక పాఠశాలలను ఏర్పాటు చేశారని తెలిపారు. అంతేకాకుండా వారి అయినటువంటి సావిత్రిబాయి పూలేకు విద్య నేర్పించి, వారిని ఆ పాఠశాలలో ఉపాధ్యాయ రాలినిగా చేసిన మహనీయుడని అన్నారు. ఈ భారతదేశంలో మహాత్మా అని ఇద్దరినీ అంటారని, ఒకడు మహాత్మా గాంధీ అయితే మరొకరు మహాత్మ జ్యోతిబా పూలే మాత్రమే అని సామాజిక సంస్కరణలు, మానవ హక్కులు, సమ సమాజ స్థాపన, మహిళల విద్యాభివృద్ధికి నాంది పలికిన మహాత్ముడని అన్నారు. వారి ఆశయాలను మరింత ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం మనపై ఉందని తెలిపారు. వెనుకబడిన తరగతుల వర్గాల అభివృద్ధికి ప్రభుత్వం అనేక పథకాలను, అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టుతున్నదని వీటన్నింటిని ఉపయోగించుకుని బీసీ వర్గాల ప్రజలు మరింత అభివృద్ధి సాధించే దిశగా కృషి చేయాలని వాటిని వినియోగించుకోవాలని తెలిపారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. మహాత్మ జ్యోతిబా పూలే సామాజిక సంస్కరణల నాంది పలికి, సామాజిక అసమానతల మీద పోరాటం చేసి మహాత్మా అని పేరు పొందినటువంటి మహానుభావుడన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహాత్మ జ్యోతిబా పూలేజయంతిని అధికారికంగా జరుపుకోవాలని ఆదేశించారని, మహాత్మ జ్యోతిబా పూలే ఆదర్శ బాటలోమనమందరము నడవాలన్నారు. జిల్లాలో అక్షరాస్యత పెరగాలని, ఆడపిల్లలు బాగా చదువుకోవాలని, వారికి కావాల్సిన అన్ని సదుపాయాలను చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటున్నదని అన్నారు.మహాత్మ జ్యోతిబా పూలే జయంతిని పురస్కరించుకొని ఈ రోజున రాష్ట్ర ప్రభుత్వం 2024-25 ఆర్థిక సంవత్సరంలో అనంతపురం జిల్లా నందు స్వయం ఉపాధి పథకం ద్వారా అర్హులైన 477 మంది లబ్ధిదారులకు రూ. 11.61 కోట్ల మెగా చెక్ ను అందించే కార్యక్రమాలను చేపట్టుతున్నదని అన్నారు. అన్ని మండలాలు మరియు మున్సిపల్ కార్పొరేషన్ లలో లబ్ధిదారులను ఎంపిక చేసి వీరికి అందజేయడం జరుగుతుందనన్నారు. ప్రజలందరూ ఎంపీడీవో, మున్సిపల్ కార్యాలయాల్లో ఏ విధంగా దరఖాస్తు చేసుకోవాలో తెలియజేయడం జరుగుతుందని, దీనిని వెనకబడిన వర్గాల ప్రజలు అందరూ ఉపయోగించుకునే విధంగా ఇప్పటివరకు లబ్ది చేకూరాలని కుటుంబాలకు దీనిని పొందాలని అన్ని కుటుంబాలు బాగు కావాలని ఈ ప్రభుత్వం ఆశిస్తున్నదని తెలిపారు. అనంతపురంలో వేసవికాలంలో వివిధ ఇంజనీరింగ్ పనులు రోడ్లు, వంతెనలు, వాటర్ ట్యాంకులు, వివిధ రకాల అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతున్నదని అన్నారు. అనంతపురం జిల్లా నందు గౌరవ పార్లమెంటు సభ్యులు జిల్లాకి మంచి చేయాలని ఉద్దేశంతో అధికారులను, వివిధ సంస్థలను కలిసి అభివృద్ధి బాటకు కృషి చేస్తున్నారన్నారు. ఈ మధ్యనే జిజిహెచ్ లో అనంత మదర్స్ మిల్క్ బ్యాంకు ప్రారంభించడం జరిగిందని, ఎంపీ నిధుల నుండి 12 లక్షలు నిధులను మంజూరు చేసి ఏర్పాటుకు కృషి చేశారని, ఇలాంటి మదర్ మిల్క్ బ్యాంకులు హైదరాబాదు, తిరుపతి తర్వాతఅనంతపురంలో ఏర్పాటు చేసుకున్నందుకు మనమంతా గర్వించదగ్గ విషయమని అన్నారు. వెనుకబడిన తరగతుల వారికి ఈ ప్రభుత్వం అందరి భాగస్వామ్యంతో మీరు చేసే విధంగా కృషి చేస్తున్నదని తెలిపారు.సమావేశంలో వాల్మీకి వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ అంకె ఈశ్వరయ్య, నాయి బ్రాహ్మణ వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ మంగళ ఆదినారాయణ, రజిక వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పరమేశ్వర్, వివిధ బీసీ సంఘాల నాయకులు, ప్రతినిధులు మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాలను, ఆదర్శాలను వివరించారు. అనంతరం బిసి కార్పొరేషన్, ఈడబ్ల్యూఎస్ మరియు కాపు కార్పొరేషన్ ద్వారా స్వయం ఉపాధి నిమిత్తం 477 మంది లబ్ధిదారులకు 4 కోట్ల 77 లక్షల సబ్సిడీ 6 కోట్ల 84 లక్షలు బ్యాంకు లోను మొత్తము 11.61 కోట్లు మెగా చెక్కును పార్లమెంటు సభ్యులు, జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా యోగ ,వివిధ సాంస్కృతిక నృత్య ప్రదర్శనలను చేసిన విద్యార్థినీలకు అనంతపురం పార్లమెంటు సభ్యులు, జిల్లా కలెక్టర్ బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఏ.మలోల, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు తిప్పేనాయక్, రామ్మోహన్, సోషల్ వెల్ఫేర్ జెడి రాధిక, జిల్లా పరిషత్ సీఈవో రామచంద్ర రెడ్డి, బీసీ వెల్ఫేర్ డిడి ఖుష్బూ కొఠారి, డిటిడబ్ల్యువో రామాంజనేయులు, జిల్లా మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్ రామసుబ్బారెడ్డి, బిసి కార్పొరేషన్ డిడి సుబ్రమణ్యం వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, వివిధ బీసీ సంఘాల నాయకులు, ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# పెరుగుతున్న రియల్ ఎస్టేట్ దందా

◆ కిరాయి మనుషులను వాడుకుంటున్న కొత్త సంస్కృతి ◆ సివిల్ కేసులో పోలీసులు జోక్యం

◆ ప్రజా వాణీలో పరిష్కారం కాని పేదల సమస్యలు



డి.వెంకన్న

**మాడుగుల ఏప్రిల్ 11 నవభూమి** :జిల్లా లోని రీయల్ ఎస్టేట్ దందా రోజు రోజుకి పెరుగుతుంది.కిరాయి మనుషులను పెదాలపై ఉసుగోలుపే కొత్త సంస్కృతి పెరుగుతుంది. సివిల్ కేసుల్లో పోలీసులు జోక్యం పెరుగుతుంది.ప్రతి సోమవారం జిల్లా కలెక్టరేట్ లో జరుగుతున్న ప్రజావాణీ లో నూటికి 90 శాతం పేదలు సమస్యలు పరిష్కారం కావడం లేదని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రదాన కార్యదర్శి డి.వెంకన్న పేర్కొన్నారు.శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రావికమతం మండలం కోట్నా బిల్లి గ్రామానికి చెందిన గౌరాపెద్దిరాజు ఆదివాసీ గిరిజన వ్యక్తికి సర్వే నెంబర్ 144/1 లో రెవెన్యూ అదికారులు పూర్వం పట్టా ఇచ్చారని తెలిపారు.దిన్ని అనేక సంవత్సరాలుగా సాగు చేసుకుంటు ఉపాధి పోందుతున్నారని తెలిపారు.దీనిపై నర్సిపట్నం కు చెందిన అదికారి గోపోల్ రావు కుటుంబ సభ్యులు కన్ను ఈ భూమిపై పడిందని తెలిపారు.దింతో ఈ భూమి నాదంటు గత కోంత కాలంగా గౌరా పెద్దిరాజు ను బెదిరిస్తూ ఇబ్బందులు పెడుతున్నారని తెలిపారు. గురువారం రెండు పోలీసులు స్టేషన్లు కు చెందిన పోలీసులు రెవెన్యూ అదికారులు నర్సిపట్నం కు చెందిన 50 కిరాయి మనుషుల ను అదికారి గోపోల్ రావు కుటింబికులు తీసుకువచ్చి గౌరా పెద్దిరాజు ను బలవంతంగా భూమి నుండి గెంటేసారని తెలిపారు.దీన్ని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తుందని తెలిపారు. వెంటనే గౌరా పెద్దిరాజు కు ఇచ్చిన పట్టా భూమిని చూపించి బలవంతంగా కిరాయి మనుషులతో తోలగించిన అదికారులు పోలీసుల పైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు.జిల్లాలోని ఇటువంటి సంఘటనలు అనేక మైనవి జరుగుతున్నాయని తెలిపారు.మంగళవారం దేవరాపల్లి మండలం లోని ఏ.కోత్తపల్లి ఓ రీయల్ ఎస్టేట్ వ్యాపారి కిరాయి మనుషులతో దాడి చేసారని తెలిపారు.భూస్వాములు ధనవంతులు అక్రమించుకుంటే అదికారులు నోరు మెదపడం లేదని అన్నారు.గర్సింగి పంచాయతీ ప్రభుత్వ భూమిలో బోరువేసేసి గెడ్డలు కప్పేసిన పట్టించుకో లేదన్నారు. దేవరాపల్లి కాయగూరలు మార్కెట్ నుండి రైవాడ లింక్ కెనాల్ వరకు కోట్లు విలువ చేసె ఇరిగేషన్ భూములు అమ్మేషిన పట్టించుకో లేదన్నారు.కె కోటపాడు మండలం కింతలి ఆర్లే లో ప్రభుత్వ భూమిని అక్రమించేసిన పట్టించుకోలెదన్నారు. బుచ్చయ్యపెట మండలం ఆర్ బీమవరంలో 110 ఎకారాలు ప్రభుత్వ భూములు అక్రమించేసిన పట్టించుకో లేదన్నారు.వి మాడుగుల మండలం శంకరం పంచాయతీ లో వందల ఎకరాలు భూములు అక్రమించేసిన రెవెన్యూ అధికారులు పట్టించుకోవడం లేదన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రే స్వయాన ప్రభుత్వ భూములు అక్కమిస్తె చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్లకు అదేశాలు జారి చేసిన పట్టించు కోవడం లేదన్నారు.ప్రతి సోమవారం జిల్లా కలెక్టర్ లో జరుగుతున్న ప్రజావాణీ లో నూటికి 90 శాతం సమస్యలు పరిష్కారం కావడం లేదన్నారు.సివిల్ కేసులో పోలీసులు జోక్యం పెరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.9/77 అసైన్డ్ చట్టాన్ని రక్షించవలసి అదికారులే భూస్వాములు కోమ్ముకాస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ కాలంలో రీయల్ ఎస్టేట్ వ్యాపారాలు కిరాయి మనుషులను వాడుకుంటున్న కొత్త సంస్కృతికి తెరతీసారని ఇది చాల ప్రమాదమన్నారు.ఇదే పరిస్థితి జిల్లా లో కొనసాగితే పూర్తిగా పేదల భూములు కాలి అవ్వడం కాయమన్నారు.రావికమతం మండలం కోట్నాబిల్లి లో ఆదవాసి గిరిజనులు లాంటి పేదలు జిల్లా లో అనేక మందిపై రీయల్ ఎస్టేట్ వ్యాపారులు దందా పెరిగిపోతుందని , వెంటనే భూ అక్రమణ ను రీయల్ ఎస్టేట్ వ్యాపారులు దందాను అరికట్టాలని సివిల్ కేసుల్లో పోలీసులు జోక్యం తగ్గించాలని పేదల భూములకు రక్షణ కల్పించాలని వెంకన్న డిమాండ్ చేసారు.

## కప్పలవారిపాలెం వద్ద నల్లమడ డ్రైన్‌పై

# నూతన బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన



**బాపట్ల-నవభూమి** : పేరలి కప్పలవారిపాలెం గ్రామస్తుల 27 ఏళ్ల కల నెరవేరబోతుందని నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ అన్నారు.మండలంలోని పేరలి కప్పలవారిపాలెం నల్లమడ డ్రైన్‌పై ప్రధాన మంత్రి గ్రామీణ సడక్ యోజన పథకం నిధులు రూ.14.10 కోట్ల వ్యయంతో నిర్మించనున్న నూతన బ్రిడ్జి శంకుస్థాపన కార్యక్రమంలో బాపట్ల పార్లమెంటు సభ్యులు తెన్నేటి కృష్ణప్రసాద్‌తో కలిసి వేగేశన నరేంద్ర వర్మ పాల్గొని భూమి పూజ చేసి,శిలాఫలకం ఆవిష్కరించారు.ముందుగా ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మకి,ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్‌కు గ్రామస్తులు అడుగు అడుగున పూలతో ఘన స్వాగతం పలికారు.మహిళలు హారతులు పట్టారు.యువత టపాసులు కాల్చుతూ మంగళ వాయిద్యాలతో శిలాఫలకం వద్దకు తోడ్కొని వెళ్లారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చీరాల గోవర్ధనరెడ్డి,మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఏపూరి భూపతిరావు, పేరలి,కప్పలవారిపాలెం, సమ్మెటవారిపాలెం,పిన్ని బోయినవారిపాలెం గ్రామ పెద్దలు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.థకం నిధులు రూ.14.10 కోట్ల వ్యయంతో నిర్మించనున్న నూతన బ్రిడ్జి శంకుస్థాపన కార్యక్రమంలో బాపట్ల పార్లమెంటు సభ్యులు తెన్నేటి కృష్ణప్రసాద్‌తో కలిసి వేగేశన నరేంద్ర వర్మ పాల్గొని భూమి పూజ చేసి,శిలాఫలకం ఆవిష్కరించారు.ముందుగా ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మకి,ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్‌కు గ్రామస్తులు అడుగు అడుగున పూలతో ఘన స్వాగతం పలికారు.మహిళలు హారతులు పట్టారు.యువత టపాసులు కాల్చుతూ మంగళ వాయిద్యాలతో శిలాఫలకం వద్దకు తోడ్కొని వెళ్లారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చీరాల గోవర్ధనరెడ్డి,మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఏపూరి భూపతిరావు, పేరలి,కప్పలవారిపాలెం,సమ్మెటవారిపాలెం,పిన్ని బోయినవారిపాలెం గ్రామ పెద్దలు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జ్యోతిరావు పూలే ఒక గొప్ప సామాజిక సంస్కర్త


### మాజీ మంత్రి డాక్టర్ పల్లె, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి



**అనంతపురం ఏప్రిల్ 11 నవభూమి** :మహాత్మా జ్యోతిరావు పూలే ఒక గొప్ప సామాజిక సంస్కర్త ,మంచి రచయిత అని పుట్టపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కొనియాడారు. మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా శుక్రవారం అనంతపురం జిల్లా పరిషత్ కార్యాలయం ఆవరణంలో ఉన్న పూలే విగ్రహానికి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో కులవివక్ష అంటరనితనంపై పోరాటం చేసి వెనుకబడిన బడుగు బలహీన వర్గాలకు హక్కులు మహిళలకు విద్యావకాశం కల్పించిన గొప్ప సంఘసంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే అని పేర్కొన్నారు. పూలే భార్య సావిత్రిబాయి పూలే తో కలిసి 1848లో బాలికల విద్య కోసం ప్రత్యేకంగా పాఠశాలను ప్రారంభించారని గుర్తు చేశారు అంతేకాకుండా 18 73లో సత్యశోధక్ సమాజ్ అనే సామాజిక సంస్థను ప్రారంభించి కుల వివక్ష లింగ అసమానతలకు వ్యతిరేకంగా పోరాడడానికి ప్రజల్లో ఒక చైతన్యాన్ని తీసుకొచ్చారని తెలిపారు ఇలాంటి మహనీయుల చరిత్రను ప్రతి ఒక్కరు ఎల్లప్పుడూ గుర్తు పెట్టుకోవాలని కోరారు. జ్యోతిరావు పూలే చేసిన సేవలు ఎనలేనివని ఆయన బాటలో మనమందరం నడుద్దామని పిలుపునిచ్చారు .ఆయనకు ఘన నివాళులు అర్పిద్దామని తెలిపారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి,ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తోపాటు కూటమి పార్టీల నాయకులు రామకృష్ణ ఓబుల్ రెడ్డి ,శివారెడ్డి సర్పంచ్ రవి , యాదాలంకాపల్లి హరి , పలువురు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అనంతకు విచ్చేసిన జోయాలుక్కాస్ గోల్డ్ ఎండీ సీఈవో జోయాలుక్కాస్

### ఘన స్వాగతం పలికిన పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె



**అనంతపురం ఏప్రిల్ 11 నవభూమి** :అనంతపురం పీవీ కేకే ఇంజనీరింగ్ కళాశాల ఆవరణంలో ఉన్న హెలిప్యాడ్ వద్ద ప్రత్యేక హెలికాప్టర్ లో దిగిన జోయాలుక్కస్ గ్రూప్ ఎండీ సీఈవో జాయ్ ఆలుక్కాస్ గ్రూప్ ఆఫ్ డైరెక్టర్లు థామస్ ,రాజేష్ ,ఆంటోనీ హెన్రీ ,రాజేష్ కు ఘన స్వాగతం పలుకుతూ పుష్ప గుచ్చాం అందించి పల్లె బంగళాకు ఆహ్వానించిన మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ,పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పి వి కే కే ఇంజనీరింగ్ కళాశాలల చైర్మన్ పల్లె వెంకట కృష్ణ కిషోర్ రెడ్డి కేరళ మాజీ డిజిపి శంకర్ రెడ్డి వారి సతీమణి సౌభాగ్యరాణి కుటుంబ సభ్యులు .జోయా ఆలుక్కాస్ , గ్రూప్ డైరెక్టర్లు కు పల్లె నివాసంలో మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఆతిథ్యాన్ని వారు స్వీకరించారు.అనంతరం పల్లె కుటుంబ సభ్యులు జోయ లక్కాస్ గోల్డ్ గ్రూప్ ఎండీ సీఈవో,డైరెక్టర్లుకు శాలువా కప్పి సన్మానించారు.

## వైసిపి కార్యాలయంలో ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

### ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులతో కలసి నివాళి అర్పించిన జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి




**అనంతపురం, ఏప్రిల్ 11 నవభూమి** :వెనుకబడిన వర్గాల అభ్యున్నతికై అవిశ్రాంతంగా కృషి చేసిన మహనీయులు, ప్రముఖ సంఘసంస్కర్త "మహాత్మా జ్యోతిరావు పూలే" 199 వ జయంతిని పురస్కరించుకొని అనంతపురం జిల్లా కేంద్రంలోని వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయం నందు "జ్యోతిరావు పూలే" జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సందర్భంగా ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులతో కలసి వైయస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి పాల్గొని పూలే చిత్రపటానికి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి మహాత్మా జ్యోతిరావు పూలే కృషి చిరస్మరణీయం అని పేర్కొన్నారు. స్త్రీ విద్య కోసం ఎంతో కృషి చేశారని చెప్పారు. పేదలు ఉన్నత స్థానికి ఎదగాలంటే విద్యతోనే సాధ్యం అని చెప్పిన వ్యక్తి పూలే అని చెప్పారు. జ్యోతిరావు పూలే ని ఆదర్శంగా తీసుకుని దివంగత ముఖ్యమంత్రి డా.వైయస్సార్ పేద విద్యార్థుల కోసం ఫీజ్ రియంబర్స్మెంట్ తీసుకువస్తే, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ బడుల్లో ఇంగ్లీష్ విద్యను ప్రవేశ పెట్టారని గుర్తు వేశారు. మరి బడుగు బలహీన వర్గాలు అండగా ఉంటామని నమ్మించి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం పేదలకు అన్ని విధాలుగా తీవ్ర అన్యాయం చేస్తోందని విమర్శించారు.

నవభూమి
www.navabhoomi.in
7 విజయవాడ
శనివారం
12,ఏప్రిల్ 2025



## ఘనంగా మహాత్మ జ్యోతిబాపూలే జయంతి వేడుకలు

**అనంత పురం ఏప్రిల్ 11 నవభూమి :**మహాత్మా జ్యోతిబా పూలే 199 వ జయంతిని పురస్కరించుకుని స్థానిక జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఉమ్మడి అనంతపురము జిల్లా ప్రజా పరిషత్ బోయ గిరిజమ్మ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మొదటగా జ్యోతిబా పూలే విగ్రహానికి పుష్ప మాలతో నివాళులు అర్పించారు. అనంతరం చైర్ పర్సన్ మాట్లాడుతూ, గాంధీజీ కంటే ముందుగా మహాత్మ బిరుదుతో జన నీరాజనాలు అందుకున్న గొప్ప వ్యక్తి మహాత్మా జ్యోతిరావ్ పూలే అని సమాజం లో స్త్రీ లు సగభాగం అని, వారి అభివృద్ధి వలనే సమాజం అభివృద్ధి చెందుతుంది అని. ఆ అభివృద్ధి కేవలం విద్య తో సాధ్యమని భావించి అందుకోసం ఎన్నో మహిళా పాఠశాలలు ఏర్పాటు చేసి మహిళా సాధికారతకు అశేష కృషి చేసిన సంఘ సంస్కర్త అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టరు, నగర పాలక సంస్థ మేయరు వసీం, డిప్యూటి మేయర్ వాసంతి సాహిత్య, జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి, ఉప ముఖ్య కార్యనిర్వహణ అధికారి, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారులు, బిసి కుల సంఘ నాయకులు , ఇతర పుర ప్రముఖులు పాల్గొన్నారు.

## చీడికాడలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు



**మాడుగుల ఏప్రిల్ 11 నవభూమి :**మాడుగుల : నియోజకవర్గంలోని చీడికాడ మండలం జైతవరం గ్రామంలో మహాత్మ జ్యోతిరావు పూలే జన్మదిన వేడుకలు గ్రామ సచివాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సచివాలయం ఉద్యోగస్తులు అందరూ కలిసి జ్యోతి రావు పూలే చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాదిగ ఉద్యోగుల సంఘం అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి మోర్తా శ్రీనివాసరావు మాట్లాడుతూ సంఘ సంస్కర్త కర్త , సామాజికవేత్త , స్త్రీ విద్య కోసం ఎంతో పాటు పడ్డారని సమాజంలో అస్పృశ్యత నివారణ కొరకు ఎంతో కృషి చేశారని అన్నారు. ప్రపంచ మేధావి అయిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రపంచ రాజకీయ చరిత్రలో 50 సంవత్సరాలు పార్లమెంట్లు ఏలిన డాక్టర్ బాబు జగజీవన్ రామ్ వీరిద్దరూ కూడా మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాలకు అనుగుణంగా నడిచారని అన్నారు. కాబట్టి మనందరం అదే బాటలో నడవాలని అన్నారు. ఈ కార్యక్రమం లో హార్టికల్చర్ అసిస్టెంట్ అప్పన్న రమణ బాబు, మహిళా పోలీస్ బెహరా సుధారాణి, వైద్య సిబ్బంది మరియు అంగన్వాడీ సిబ్బంది సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జ్యోతిబాపూలేకు ఘననివాళులు అర్పించిన కె సంజయ్ కుమార్



**నెల్లూరు,ఏప్రిల్ 11,(నవభూమి)::**మహాత్మా జ్యోతిబాపూలే 199వ జయంతి సందర్భంగా నెల్లూరు నగరంలోని మినీ బైపాస్ రోడ్డు దగ్గర ఉన్న మహాత్మా జ్యోతిబాపూలే విగ్రహానికి నెల్లూరుజిల్లా కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ కె సంజయ్ కుమార్పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కె సంజయ్ కుమార్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి,కుల వివక్షతకు వ్యతిరేకంగా పోరాడిన మహనీయుడు జ్యోతిబాపూలే జయంతి పురస్కరించుకొని.. సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు నారపరెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు జ్యోతిబాపూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగిందన్నారు. రాహుల్ గాంధీ పిలుపుమేరకు దేశవ్యాప్తంగా బీసీ జనగణన జరిగేంతవరకు కాంగ్రెస్ పార్టీ పోరాడుతుందని తెలిపారు. బాలికలకు మొదటి పాఠశాల వితంతువులకు ప్రోత్సాహం కల్పించిన ఘనత పూలే దంపతులకు దక్కుతుందని సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నెల్లూరు సిటీ జనరల్ సెక్రటరీ సుధీర్ రూరల్ కాంగ్రెస్ ఇంచార్జ్ మల్లికార్జున్ రెడ్డి,రాజశేఖర్ రెడ్డి, సేవాదళ్ చైర్మన్ సుజాత,ధనుంజయ్,తదితరులు పాల్గొన్నారు.


## కేజే పురంలో పౌష్టికాహార పక్షోత్సవ కార్యక్రమం



**మాడుగుల ఏప్రిల్ 11 నవభూమి :**మాడుగుల : మండలం లోని కేజే పురం గ్రామం లో శుక్రవారం అంగన్వాడీ కేంద్రం లో పౌష్టి కాహార పక్షోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సీడీపీఓ సి.హెచ్. శ్రీదేవి ఆధ్వర్యం లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పౌష్టికాహార పక్షోత్సవ కార్యక్రమం లో భాగంగా గర్భిణీలకు , తల్లులకు చిరు దాన్యాలపై అవగాహన కల్పించారు. పోషణ పక్వాడ కార్యక్రమం లో భాగంగా ఈ కార్యక్రమాలను ఏప్రిల్ 8 నుంచి మే 22 వ తేదీ వరకు నిర్వహిస్తామని శ్రీదేవి తెలిపారు. ఈ కార్యక్రమం సూపర్వైజర్ ఈశ్వరమ్మ , అంగన్వాడీలు , గర్భిణీలు , పిల్లలు , మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పూలే

**మామిడికుదురు. ఏప్రిల్11. నవభూమి.** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే అని మామిడికుదురు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అప్పన శ్రీరామకృష్ణ పేర్కొన్నారు. పూలే జయంతిని శుక్రవారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు మామిడికుదురు సాంఘిక సంక్షేమ శాఖ బాలుర హాస్టల్లో. ఆయన విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. అనంతరం పూలే చేసిన సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో నాయకులు ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు నీతి పూడి బాల సత్యనారాయణ . బత్తుల సురేష్ బాబు. వానరాశి దొరబాబు. తదితరులు పాల్గొన్నారు.



### బీసీల సంక్షేమానికి
# ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది

- బీసీల అభ్యున్నతికి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాం
- రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి
- ఘనంగా మహాత్మాజ్యోతిరావుపూలే జయంతి వేడుకలు





**నెల్లూరు,ఏప్రిల్ 11,(నవభూమి)::**బీసీల సంక్షేమం, రాజకీయ ప్రాధాన్యతకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కట్టుబడి వుందని రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం ఉదయం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో బీసీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి,జిల్లా కలెక్టర్ ఆనంద్,జాయింట్ కలెక్టర్ కార్తీక్,పలువురు బీసీ నాయకులు,అధికారులు హాజరయ్యారు. తొలుత మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రపటానికి మంత్రి, కలెక్టర్,జాయింట్ కలెక్టర్ తదితరులు పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలనతో జయంతి వేడుకలను ప్రారంభించారు. జిల్లాలో 500మంది బీసీ యువతకు స్వయం ఉపాధిపథకాల కింద రూ.11.4 కోట్ల సబ్సిడీ రుణాల మెగా చెక్కును మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం మాట్లాడుతూ యావత్ భారతదేశం గర్వించదగ్గ మహనీయుడు పూలే అని, ఆయన గొప్పగొప్ప ఆలోచనలతో దేశంలో అట్టడుగున వున్న ప్రజలకు మేలు చేకూరేందుకు అనేక కార్యక్రమాలు చేపట్టారన్నారు. ఆ మార్గదర్శి చూపిన బాటలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పనిచేస్తూ పేద వర్గాల సంక్షేమానికి అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలుచేస్తున్నట్లు చెప్పారు. విద్యతోనే పేదల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని విద్యకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చిన గొప్ప సంఘసంస్కర్త పూలే అని,ఆయన స్ఫూర్తితోనే ప్రభుత్వాలు విద్యకు పెద్దపీట వేస్తున్నాయని చెప్పారు. 1947లో స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి కూడా గ్రామీణ ప్రాంత ప్రజల అభ్యున్నతి, విద్యాభివృద్ధికి ప్రభుత్వాలు ఆలోచన చేస్తూనే వున్నాయని చెప్పారు. వచ్చే విద్యాసంవత్సరం నుంచి విద్యలో అనేక సంస్కరణలు తీసుకొచ్చి ప్రతి కుటుంబానికి కూడా విద్యను అందించాలనే లక్ష్యంతో తమ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని,ఈ దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నూతన విద్యావిధానం అమలుకు అనేక చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు. జిల్లాలో కూడా విద్యాభివృద్ధికి జిల్లా కలెక్టర్ ఆనంద్ ప్రత్యేకంగా శ్రద్ధపెడుతున్నారని,ఎలాంటి కార్యక్రమాలు అమలుచేయాలో కూడా తాము చర్చించినట్లు మంత్రి చెప్పారు. తన నియోజకవర్గమైన ఆత్మకూరులో బాలికా విద్యకు పెద్దపీట వేస్తూ అనేక గురుకుల పాఠశాలలు, కళాశాలలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ విద్యాసంవత్సరం నుంచే బీసీ బాలికల జూనియర్ కళాశాలను ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించిన ఘనత ఎన్టీఆర్‌కే దక్కిందని,చంద్రబాబునాయుడు కూడా రాష్ట్రంలో బీసీలకు నామినేటెడ్ పదవుల్లో అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని చెప్పారు. అలాగే నెల్లూరులో బీసీ భవన్ పూర్తి చేయాలని పలువురు కోరగా, రూ.5.27 కోట్లుతో నెల్లూరులో బీసీ భవన్ పూర్తికి చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి చెప్పారు. జిల్లాలోని బీసీ జూనియర్ కళాశాల హాస్టళ్లకు సొంత భవనాలు లేవని, మెరుగైన వసతులు లేవని మంత్రి దృష్టికి తీసుకురాగా, స్పందించిన మంత్రి ఈ విషయమై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని చెప్పారు. వందలాది కోట్ల రూపాయలను బీసీల సంక్షేమానికి ప్రభుత్వం ఖర్చుచేస్తుందని మంత్రి పునరుద్ఘాటించారు. జాయింట్ కలెక్టర్ కె కార్తీక్ మాట్లాడుతూ జ్యోతిరావు పూలే ఆదర్శ భావాలను భవిష్యత్ తరాలకు అందించడమే లక్ష్యంగా ప్రతిఏటా ఆయన జయంతిని ఘనంగా నిర్వహించుకున్నట్లు చెప్పారు. సమాజంలో ఆర్థిక అసమానతలు తొలగాలని, సామాజిక న్యాయంతోనే అట్టడగు వర్గాల అభ్యున్నతి సాధ్యమని నమ్మి జీవితాంతం పేదవర్గాల కోసం పనిచేసిన మహానేత పూలే అని, ఆయన అడుగుజాడల్లో ప్రతిఒక్కరూ పయనించి భవిష్యత్ తరాగలకు ఆ మహనీయుని గొప్ప భావాలు అందించాలని ఈ సందర్భంగా జేసీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మన్ చెంచలబాబు యాదవ్,జిల్లా బీసీ సంక్షేమ అధికారి వెంకటలక్ష్మమ్మ,బీసీ కార్పొరేషన్ ఈడి నిర్మలాదేవి,ఎస్సి కార్పొరేషన్ ఈడి శ్రీనివాసులు, పలువురు బీసీ సంఘనాయకులు,బీసీ సంక్షేమశాఖ అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు



**అమలాపురం. ఏప్రిల్ 11.(నవభూమి ప్రతినిధి):** జ్యోతిభా పూలే 199వ జయంతి నీ పురస్కరించుకొని వెనుక బడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోశుక్రవారం స్థానిక కలెక్టరేట్ నందు పూలే చిత్ర పటానికి జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్.. లంక దినకర లు పూలే చిత్రపటానికి పూలమా లేసి నివాళులర్పించారు అనంతరం జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ మాట్లాడుతూ ఆది సంస్కర్త పూలే ఆలోచ నలు వర్తమాన సమాజం లో అణగారిన వర్గాలలో స్ఫూర్తిని రగిలి స్తున్నాయ న్నారు. సామాజిక చరిత్ర కలిగిన పూలే సామాజిక పునర్నిర్మాణ వేత్తగా స ముచిత స్థానం ఉందని సమాజంలో అసమానత లు బానిసత్వాన్ని శ్రామికుల దుర్భర స్థితిని పూలే ఎలుగెత్తి చాటార న్నారు పీడత జన బాంధ వుడుగా సామాజిక తత్వ వేత్తగా ఉద్యమ కారులు గా సంస్కరణ వాదిగా సామాజిక సేవ తప్పరు నిగా దీన జన బాంధ వునిగా లింగ వివక్షతకు వ్యతిరేకిగా అణగారిన వర్గాల హృద యాలలో చిరస్థాయిగా నిలిచార న్నారు. రాజ్యసభ సభ్యు లు పిల్లి సుభాష్ చంద్ర బోస్ .. మాట్లాడుతూ నానా జాతుల జీవన స్థితిగతు లు గమనసీలిగా కుట్ర జాతీయవాదాన్ని భగ్నం చేసిన రచన శీలిగా, విప్లవ యోధుడిగా పేరుగాంచారన్నారు అట్టడుగు కులాల ప్రజలకు సమాన హక్కులు కల్పించడం. అణ గారిన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహనీయులని, సమాజంలో సగభాగంగా ఉన్న స్త్రీలు అభివృద్ధి చెందకపోతే సమాజం అభివృద్ధి చెందదని పూలే భావించి స్త్రీలు విద్యావం తులు కావాలని నమ్మిన వ్యక్తన్నారు. జిల్లా జా యింట్ కలెక్టర్ టి నిశాంతి . మాట్లాడుతూ మానవ హక్కులు ఉల్లంఘనకు గురికా కుండా సమ సమాజ స్థాపన కోసం అలుపెరు గని పోరాటం చేసిన మహాయోధు డన్నారు. సమాజాన్ని అధ్యయనం చేసి జ్ఞానా న్ని సము పార్జించిన మహనీయుడన్నారు బహుముఖ ప్రజ్ఞాశాలిగా బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి తన జీవి తాన్ని అంకితం చేశాడని ఆయన సేవలను కొని యాడారు. ఆధునిక భారత దేశంలో మొదటి సామాజిక ఉద్యమకా రుడు గొప్ప సంస్కర్త అయిన జ్యోతి భా పూలే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను గురువుగా భావించార న్నారు. అందరికీ సమాన హక్కుల సాధన వంటి లక్ష్యాలతో సత్యశోధక్ సమాజ్ ద్వారా విస్తృత ప్రచారం గావించారన్నా రు. ప్రతి వ్యక్తికి ప్రభుత్వ అభివృద్ధి ఫలాలు అందిం చడం ద్వారా పూలే, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వంటి మహ నీయుల ఆశయాలను, భావజాలాన్ని ప్రభుత్వా లు నెరవేరుస్తున్నాయ న్నారు. ఈ కార్యక్రమంలో కార్మిక మంత్రి వాసంశెట్టి సుభాష్ ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్, కే సూర్య నారాయణ రావుజిల్లా స్థాయి అధికారులు, జిల్లా బీసీ సంక్షేమ అధికారి పి ఎస్ రమేష్. తదితరులు పాల్గొన్నారు.

## మాతృశిశు మరణాలు నివారించాలి: డిఎంహెచ్ఓఈ బిదేవి




**అనంతపురం, ఏప్రిల్ 11 నవ భూమి :**నగరంలోని డిఎంహెచ్ఓ కార్యాలయంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా.ఈబి.దేవి అధ్యక్షతన మార్చి మాసంలో జిల్లాలో 15 శిశు మరణాలు, ఒక మాతృ మరణం జరగగా, మరణాలు జరగడానికి గల కారణాలను ఆ ప్రాంత డాక్టర్స్ మరియు సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి మాట్లాడుతూ మాతృ మరణాలు శిశుమరణాలు నివారించాలని, ముఖ్యంగా శిశు మరణంకానీ, మాతృ మరణంకానీ జరిగినప్పుడు మరణానికి ముందు ఏ రకమైన ఇబ్బందులు ఎదురైనాయి, మరణానికి గల కారణాలు తెలుసుకొని మరోసారి అలాంటి కారణంతో మరణం జరగకుండా డాక్టర్స్, సిబ్బంది తగిన చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే గర్భిణీ స్త్రీ డెలివరీ తరువాత కూడా తగిన జాగ్రతలు తీసుకోవాలని తెలిపారు. ఐసిడిఎస్ ప్రాజెక్టు వారు, గర్భిణీ స్త్రీలకు అందించే న్యూట్రిషన్ ఫుడ్ ను వారు సంపూర్ణముగా తీసుకొనేలా చూసి రక్త హీనతతో బాధ పడకుండా చూడాలని ఆదేశించారు. ప్రతి గర్భిణీ స్త్రీని 12 వారాలలోపు రిజిస్ట్రార్ చేసుకొని ఆమెకు అన్నిరకాల వైద్య పరీక్షలు, వైద్యసేవలు అందించాలని కోరారు. ప్రతి గర్భిణీ స్త్రీని పరీక్షించాలని, ప్రమాదకర లక్షణాలు వున్న గర్భిణీ స్త్రీలపట్ల జాగ్రతలు తీసుకొంటూ సుఖప్రసవం జరిగేలా చూడాలని ఆదేశించారు. రక్త హీనత వున్నా, గుండె సంబంధిత సమస్యలు వున్నా, తక్కువ ఎత్తు, తల్లి గర్భంలో ఉమ్మనీరు తక్కవ వున్నా, బిడ్డ పెరుగుదల లేకపోయినా, హైరిస్క్ గర్భవతులను గుర్తించి వారికీ ప్రత్యేక వైద్యసేవలు అందించాలని కోరారు. ఆశాడే రోజున ప్రాథమిక ఆరోగ్య కేంద్రము డాక్టర్స్ వైద్య సిబ్బందికి, గర్భిణీ స్త్రీలకు, తల్లి మరియు బిడ్డకు సంబంధించిన ఆరోగ్యంపై అవగాహన కల్పించాలన్నారు. శిశు మరణాల విషయంలో కూడా తగిన జాగ్రతలు తీసుకోవాలన్నా ఏ శిశువు ఐన నెలలు నిండక పుట్టిన, లేదా తక్కువ బరువుతో పుట్టినా, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది పడుతున్న, యన్ఆర్సిలో చేర్పించి పిల్లల ఆరోగ్యం కాపాడాలన్నారు. మాల్ న్యూట్రిషన్ వల్ల ఏ శిశువు మరణించకూడదన్నారు. పుట్టిన ప్రతి శిశువుకు గంటలోపు తల్లిపాలు తాగించాలన్నారు. బుడ్డి పాలు తాగించడం మంచిది కాదన్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డా.యుగంధర్, డా.శ్రీనివాసులు, డా.అరుణలత, డా.బాబ్ జాన్, యంపిహెచ్ఈఓ లక్ష్మన్న, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## గంగన్నగూడెంలో విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

### కుటుంబ సమేతంగా పాల్గొన్న దెందులూరు ఎమ్మెల్యే ప్రభాకర్








**దెందులూరు ఏప్రిల్ 11 నవభూమి** :దెందులూరు మండలం గంగన్నగూడెం గ్రామంలో శుక్రవారం జరిగిన శ్రీ హనుమ లక్ష్మణ సీతా సమేత శ్రీ పట్టాభి రాముల వారి నూతన ఆలయ శిఖర యంత్ర జీవ ధ్వజ ప్రతిష్టా మహోత్సవముల్లో దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ గారు కుటుంబ సమేతంగా పాల్గొన్నారు.. ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ గారికి ఆలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య మంగళ వాయిద్యాల నడుమ పూర్ణకుంభ స్వాగతం పలికి పలికారు. అనంతరం జరిగిన విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ గారు కుటుంబసమేతంగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ కి. స్వా మివారి చిత్రపటాన్ని బహుకరించి సత్కరించారు.

## విద్యార్థులకు నాణ్యమైనకిట్లును అందిస్తాం : అబ్దుల్ గని



**మామిడికుదురు. ఏప్రిల్ 11.నవభూమి:** ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు నాణ్యమైన కిట్లను అందించేందుకు కార్యచరణ చేపట్టామని ఎస్ ఆర్ కె వి ఎం రాష్ట్ర పరిశీలకులు అబ్దుల్ గని తెలిపారు . మామిడికుదురు మండలం లూటుకుర్రు జడ్పీహెచ్ స్కూల్ లో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు స్టాక్ పాయింట్లు పరిశీలించారు యూనిఫాం బ్యాగ్స్ షూ లను సురక్షితంగా భద్రపరచాలన్నారు సమగ్ర శిక్ష సీఎంవో బివి సుబ్రమణ్యం .ఎంఈఓ ఎం వెంకన్న బాబు పాల్గొన్నారు.

## నేడు రాజ్యాంగంపై అవగాహన సదస్సు కార్యక్రమం

### సాయంత్రం 4 గంటలకు ప్రారంభం

### సిఎస్ఐ సంఘ కాపరి యు ముత్తు మనోహర్ బాబు వెల్లడి





పెద్దకడబూరు ఏప్రిల్ 11 (నవభూమి) :పెద్దకడబూరు మండల కేంద్రం స్థానిక సి ఎస్ ఐ చర్చి సంఘం యవనస్థుల,యవన స్త్రీలకు పురుషులకు శనివారం సాయంత్రం నాలుగు గంటలకు రాజ్యాంగంపై అవగాహన సదస్సు ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రసంగికులు డాక్టర్ దానియోలు ప్రేమ కుమార్ బాబు ద్వారా అందించడం జరుగుతుందన్నారు. అలాగే ప్రత్యేకంగా ఆర్కెస్ట్రా కూడ మన మధ్యలోకి వస్తుందని ఈ కార్యక్రమం రెవ.యు మత్తు మనోహర్ బాబు అధ్వర్యంలో నిర్వహించబడుతున్నదని కావున సంఘంలో ఉన్న ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని సంఘ పెద్దలు యూత్ కమిటీ తరపున ప్రభు పేరట మీకు తెలియజేస్తున్నాం అన్నారు కావున సంఘంలో ఉన్న ప్రతి ఒక్కరు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు.

## మహాత్మ జ్యోతిరావు పూలే జీవితం ప్రతిఒక్కరికి స్ఫూర్తిదాయకం



**బాపట్ల - నవభూమి** : బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి విశేష కృషిచేసిన మహాత్మ జ్యోతిరావు పూలే గారి జయంతి సందర్భంగా ఆ మహనీయుని స్మృతికి బాపట్ల పురపాలక సంఘ కార్యాలయనందు ఘనంగా మునిసిపల్ కమీషనర్ జి. రఘునాథ రెడ్డి నివాళులు అర్పించారు. ఆయన మాట్లాడుతూ అంటరానితనం, కుల వివక్ష నిర్మూలన కోసం పూలే అలుపెరుగని పోరాటం చేశారని,స్త్రీ విద్య కోసం పోరాడిన గొప్ప సంస్కర్త జ్యోతిరావు పూలే అని కొనియాడారు. అలాగుననే సమసమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషించారని,మహాత్మ జ్యోతిరావు పూలే జీవితం ప్రతిఒక్కరికి స్ఫూర్తిదాయకం అన్నారు. పూలే ఆశయ సాధనకు పునరంకితం కావడమే మనం అర్పించే ఘన నివాళి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ ఇంజనీర్ ఎస్.ఎస్.కృష్ణా రెడ్డి మేనేజర్. పి . లక్ష్మయ్య , పురపాలక సంఘ సిబ్బంది మరియు ప్రజలు పాల్గొన్నారు.

# రాష్ట్రాభివృద్ధి ప్రభుత్వ ధ్యేయం

**తణుకు-నవభూమి** అభివృద్ధి ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ అన్నారు. నియోజకవర్గంలో గురువారం పలు అభివృద్ధి పనులు, శంకుస్థాపన కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. అమరావతికి ప్రధాని మోదీని తీసుకువచ్చి ము ఖ్యమంత్రి చంద్రబాబు అభివృద్ధికి ప్రణాళిక రూపొందించారని అన్నారు. ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ నియోజకవర్గ అభివృద్ధికి ఎక్కువ నిధులు తీసుకొస్తున్నారని చెప్పారు. ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు మాట్లాడుతూ వైసీ పీ నాయకులు మతిస్థిమితం కోల్పోయి మాట్లా డుతున్నారన్నారు. ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ మాట్లాడుతూ నియోజకవర్గంలో రోడ్ల నిర్మాణా నికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామన్నారు. అభివృద్ధి కార్యక్రమాల్లో రాష్ట్ర మంత్రులు గొట్టిపాటి రవికుమార్, బీసీ జనార్దన్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ రాహుల్‌కుమార్ రెడ్డి, ఆర్డీవో కతీప్ కౌసర్ బానో, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఫ్లైఓవర్ నిర్మాణంలో జాప్యం.. మంత్రి జనార్దన్‌రెడ్డి ఆగ్రహంతణుకు పట్టణంలో ఫ్లైఓవర్ నిర్మాణం ఆల స్యం కావడంపై నేషనల్ హైవే అధికారులపై మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశా రు. హైవే అధికారులతో ఫోన్‌లో మాట్లాడారు. నిర్మాణ పనులు జాప్యం కావడంపై వివరణ ఇవ్వాలన్నారు. సంబంధిత కాంట్రాక్టరుకు నోటీ సులు జారీ చేయాలని ఆదేశించారు. ఉమ్మడి



పశ్చిమ గోదావరి జిల్లాలో రోడ్ల అభివృద్ధిపై ఆశాఖ ఉన్నతాధికారులతో చర్చించారు.

## గాలాయి గూడెంలో సహకార సంఘం బ్యాంకు కార్యాలయ ఆవరణలో మజ్జిగ చలివేంద్రం ప్రారంభం

### మజ్జిగ చలివేంద్రాన్ని ప్రారంభించిన మండల టిడిపి అధ్యక్షుడు మిల్లు బాబు





**దెందులూరు ఏప్రిల్ 11 నవభూమి:**దెందులూరు మండలం గాలాయగూడెం గ్రామంలోని గాలాయగూడెం సహాయ సహకార సంఘం బ్యాంకు ఆధ్వర్యంలో దెందులూరు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ మిల్లు బాబు, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు మోత్కూరి నాని బాబు, క్లస్టర్ ఇంచార్జ్ గారపాటి కొండయ్య చౌదరి, సానిగూడెం గ్రామ మాజీ సర్పంచ్ యలమర్తి శీను బాబు. గాలాయగూడెం గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పూజారి శ్రీనివాసరావు. టిడిపి సీనియర్ నాయకులు వెన్నమనేని రాజా. టిడిపి నాయకులు కార్యకర్తల ఆధ్వర్యంలో బ్యాంక్ ఆవరణలో వాహన సొధకులు గ్రామస్తులు పాదాచార్లు సౌకర్యార్థం త్రాగునీరు మరియు మజ్జిగ వేంద్రాన్ని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జనసేన ముఖ్య నాయకులు పూజారి వెంకటరత్నం నాయుడు. దోరేపల్లి రమేష్. పూజారి రాజశేఖర్. బిజెపి సీనియర్ నాయకులు దెందులూరు నియోజకవర్గ నాయకులు మండూరి బుజ్జి గోపాల్ టిడిపి జనసేన భాజపా నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సహకార సంఘాలను మరింత పటిష్టం చేసి రైతులకు సేవ చేయాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్



**అనంతపురం, ఏప్రిల్ 11: నవభూమి :**సహకార సంఘాలను మరింత పటిష్టం చేసి రైతులకు సేవ చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ అధికారులను ఆదేశించారు.108 ప్రాథమిక సహకార సంఘముల కంప్యూటరీకరణ పూర్తి చేసుకొని రాష్ట్రములో రెండవ స్థానములో వున్నందున శుక్రవారం కలెక్టరేట్ లోని మిని కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వి మరియు జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ లను జిల్లా సహకార శాఖ అధికారిణి, అరుణ కుమారి, సహకార బ్యాంక్ సీఈఓ శ్రీమతి సురేఖ రాణి కలిసి వారి సహకారమునకు ధన్యవాదములు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జాయింట్ కలెక్టర్లతో కేక ను కట్ చేయించి వారిని శాలువాలతో సన్మానించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ విజన్ డాక్యుమెంట్ లోసూచించిన విధంగా 'సహకారం ద్వారా సమృద్ధి' స్ఫూర్తిగా సహకార సంఘాలను బలోపేతం చేయాలన్నారు. కంప్యూటరీకరించిన వ్యవసాయ సహకార పరపతి సంఘాల్లో మాన్యువల్ విధానం లో లావాదేవీలు నిర్వహించరాదని కేవలం ఆన్లైన్ ద్వారా మాత్రమే నిర్వహించాలని సూచించారు.ఈ సమావేశంలో డి ఎల్ సి ఓ ప్రభాకర్ రెడ్డి ,డిపీడీఎం తేజస్విని ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## అబ్దుల్ కలాం ఫౌండేషన్ కర్లపాలెం ద్వారా ప్రతి శుక్రవారం సేవలు

**కర్లపాలెం, ఏప్రిల్ 11 (నవభూమి) :**అబ్దుల్ కలాం ఫౌండేషన్ కర్లపాలెం ద్వారా ప్రతి శుక్రవారం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని ఫౌండేషన్ ప్రెసిడెంట్ ,గ్రామ ఉప సర్పంచ్ పఠాన్ అహ్మద్ బాష తెలిపారు.కర్లపాలెం అబ్దుల్ కలాం ఫౌండేషన్ ఆధ్వర్యంలో కర్లపాలెం మండలం నల్లమోతువారిపాలెం గ్రామంలో ఇటీవల అగ్నిప్రమాదం జరిగి సర్వం కోల్పోయిన సాంబయ్య కు వంట సామాగ్రి ,దుస్తులు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ముఖ్య అతిదిగా జడ్పీటీసీ పిట్ల వేణుగోపాల్ రెడ్డి పాల్గొని అందజేశారు.ఈ సందర్భంగా పఠాన్ అహ్మద్ బాష మాట్లాడుతూ పేదలకు ప్రతి శుక్రవారం బియ్యం ,నిత్యావసర సరుకులు ,దుప్పట్లు ,అనారోగ్యంగాఉన్న వారికి ఆర్థిక చేయూత అందించడం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో షేక్ మస్తాన్ (ఆర్మీ సుబేదార్),టీడీపీ యూనిట్ నాయకులు మాడా శ్రీనివాసరావు, మునిపల్లే చిన్న,షేక్ ఇబ్రహీం, రియాజ్ బేగ్ ,బాపట్ల శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



### జిల్లాను బాల కార్మికులులేని

# ఆదర్శవంతమైన జిల్లాగా మార్చాలి

◆ అసంఘటిత కార్మికులను ఈ-శ్రమ్ పోర్టల్‌లో 100% నమోదు చేయాలి :జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్





**అనంతపురం, ఏప్రిల్ 11నవభూమి :**అనంతపురము జిల్లాను బాల కార్మికులు లేని ఆదర్శవంతమైన జిల్లాగా మార్చాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శు క్రవారం ఉదయం స్థానిక కలెక్టరేట్లోని మినీ సమావేశ మందిరంలో జాయింట్ కలెక్టర్ శివ నారాయణ్ శర్మతో కలిసి అసంఘటిత రంగ కార్మికులను ఈ-శ్రమ్ పోర్టల్ నందు నమోదు చేయుట, భవన మరియు ఇతర నిర్మాణ కార్యకర్తల సంక్షేమ సెస్ చట్టం,1996 ప్రకారం సెస్ వసూలు చేయడం, బాల కార్మికుల నిషేధం మరియు వారి యొక్క సంక్షేమం,పునరావాసంనకు సంబంధించి సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు.లిఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,ఈ-శ్రమ్ పోర్టల్ ద్వారా జిల్లాలో ఉన్న అర్హత కలిగిన అసంఘటిత రంగ కార్మికులనుఈ-శ్రమ్ పోర్టల్ నందు లబ్ధిదారులుగా నమోదు చేయుటకు అన్ని చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించారు. తద్వారా రానున్న రోజుల్లో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అందించే ప్రయోజనాలను వారికి అందించేందుకు వీలుంటుందన్నారు. ముఖ్యంగా డ్వామా, డి ఆర్ డి ఏ, మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లు, జిల్లాలోని ఎంపీడీవోలు అందరూ అసంఘటిత రంగ కార్మికులను 100% నమోదు చేయించేలా చర్యలు చేపట్టాలన్నారు. అలాగే ఎన్ఆర్ఈజీఎస్ వర్కర్లు, గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో ఉన్న స్వయం సహాయక బృందాల లబ్ధిదారులు అందరిని కూడా నమోదు చేయాల్సిందిగా ఆదేశించారు. మధ్యాహ్న భోజన పథకం వర్కర్లను, ఆశా వర్కర్లను, అంగన్వాడీ వర్కర్లను కూడా ఈ పోర్టల్ నందు నమోదు చేయించవలసిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. వీరే కాకుండా ఇతర వృత్తులలో ఉన్న వారిని కూడా ఈ-శ్రమ్ పోర్టల్ లో నమోదు చేయాల్సిందిగా కార్మిక శాఖను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.భవన నిర్మాణ కార్మికుల సెస్ వసూలుకు సంబంధించి అన్ని ప్రభుత్వ శాఖలు, స్థానిక సంస్థలు, మున్సిపాలిటీలు, ప్లాన్ అప్రూవల్ అథారిటీలందరూ ప్రతినిర్మాణంపై మొత్తం వ్యయంలో ఒక శాతం సెస్ వసూలు చేసి భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డుకు జమ చేయాల్సిందిగా ఆదేశించారు. జిల్లాలోని ప్రభుత్వ శాఖలు మరియు స్థానిక సంస్థలు ఒక వారం రోజుల లోపే 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన సెస్ వివరాలను కార్మిక శాఖకు అందజేయాల్సిందిగా సూచించారు. అన్ని ప్రభుత్వ శాఖలు స్థానిక సంస్థలు తాము చేసే ప్రతి పని యొక్క వివరాలను మరియు సెస్ వసూలుకు చెందిన వివరాలను అనుబంధం 3 మరియు 4 నందు పొందుపరచి కార్మిక శాఖకు అందజేయాలన్నారు. ప్లాన్ అప్రూవల్ అథారిటీలు వారి వివరాలను అనెక్సర్ 5 నందు ఇవ్వాలన్నారు. సెస్ చెల్లింపులు చేయడం వలన నిర్మాణరంగం మరియు అసంఘటిత రంగంలో పనిచేసే కార్మికుల ప్రయోజనాలకు ఆ డబ్బులు గరిష్టంగా ఉపయోగపడే అవకాశం ఉందని అంతేకాకుండా వారి సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలకు సైతం వాటిని ఉపయోగిం చవచ్చునన్నారు. నిబంధనలు పాటించని మరియు వివరాలను సకాలంలో అందించని శాఖలపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ ఈ సందర్భంగా హెచ్చరించారు.లిబాల కార్మికుల నిషేధానికి సంబంధించి జిల్లా కలెక్టర్ సమీక్షిస్తూ, ప్రతి బాల కార్మికుని యొక్క ప్రొఫైల్ మరియు ట్రాక్ రికార్డులను మెయింటైన్ చేయాలని వారికి సంపూర్ణమైన పునరావాసాన్ని కల్పించాలని ఆదేశించారు. అలాగే ప్రాసిక్యూషన్, మినిమం వేజెస్ పైన, బాల కార్మికుల పై చర్యల నివేదికను సమర్పించాలని కార్మిక శాఖ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ప్రతి బాల కార్మికునికి సంపూర్ణమైన పునరావాసాన్ని కల్పించాలని, తిరిగి పని ప్రదేశంలోకి వెళ్ళనీయకుండా కావలసిన అన్ని ఏర్పాట్లు చేయాల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. చట్ట ప్రకారం కోర్టుల ద్వారా కేసెస్ ఫైల్ చేసి ఆయా కేసుల వివరాలను పొందుపరచాలని కార్మిక శాఖ అధికారులకు జిల్లా కలెక్టర్ సూచించారు. జిల్లాను బాల కార్మికులు లేని ఆదర్శవంతమైన జిల్లాగా తీర్చిదిద్దాలని ఇందుకు అధికారులందరూ సహకరించి బాగా పని చేయాలని కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ జి లక్ష్మీ నర్సయ్య, అనంతపురం సహాయ కార్మిక అధికారులు రాధా రమాదేవి, సుజాత తాడిపత్రి సహాయ కార్మిక అధికారి ప్రతాప్ నాయుడు, జెడ్పి సీఈవో రామచంద్రా రెడ్డి, డిఎంహెచ్ఓ డాక్టర్ ఈబీదేవి, వ్యవసాయ శాఖ జెడి ఉమామహేశ్వరమ్మ, డీఈఓ ప్రసాద్ బాబు, సమగ్ర శిక్ష ఏపిసి శైలజ, చేనేత శాఖ ఏడి శ్రీనివాసరెడ్డి, డ్వామా, డి ఆర్ డి ఏ, మెప్మా, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్లు,ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### జ్యోతిరావు పూలే జయంతి మహోత్సవం బడుగు వర్గాలకు

# ఆశాజ్యోతి: కార్మిక శాఖ మంత్రి సుభాష్





**ఉప్పలగుప్తం (నవభూమి)**సామాజికవేత్త. బహుజనులు ఉద్యమకారుడు. సంఘ సేవకుడు దివంగత మహాత్మ జ్యోతిరావు పూలే 198 వ జయంతి సందర్భంగా అంబేద్కర్ కోనసీమ జిల్లా ఉప్పలగుప్త%శీ% మండల తాసిల్దార్ కార్యాలయం వద్ద జ్యోతిరావు పూలే విగ్రహానికి నివాళు లర్పించారు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రివర్యులు వాసంశెట్టి సుభాష్, ఎమ్మెల్సీ కుడుపూడి సూర్యనారాయణ, నాయకులు మాట్లాడుతూ బడుగు వర్గాల ఆశాజ్యోతి, అట్టడుగు వర్గాల అణిచివేతకు వ్యతిరేకంగా నిరంతరం పోరాడని యోధుడు మహాత్మ జ్యోతి పూలే ఎందరికి స్ఫూర్తి ప్రదాతగా నిలిచారని కొనియాడారు, అనంతరం సభను మండల మహాత్మ జ్యోతిరావు పూలే ప్రెసిడెంట్ అధ్యక్షులు విత్తనాల సత్యనారాయణ సభ అధ్యక్షులుగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో అమలాపురం తెలుగుదేశం బిసి సెల్ అధ్యక్షులు గుత్తుల నాగేశ్వరరావు, ఉప్పలగుప్తం మండల సర్పంచుల సమైక్య అధ్యక్షుడు కడిమి చిన్నవ రాజు, మాజీ మార్కెటింగ్ చైర్మన్ నిమ్మకాయల సూరిబాబు, కోనసీమ రైస్ మిల్ అసోసియేషన్ అధ్యక్షులు దేశం శెట్టి లక్ష్మీనారాయణ, బిసి డైరెక్టర్ కడలి వెంకటేశ్వరరావు, అగ్నికుల రాష్ట్ర డైరెక్టర్ లంకే భీమరాజు ఆర్యవైశ్యుల రాష్ట్ర డైరెక్టర్ కంకటాల రాంబాబు, ఉప్పలగుప్తం నీటి సంఘం ప్రెసిడెంట్ మోటూరి రవిశంకర్, ఎంపీటీసీ సభ్యురాలు చిక్కం త్రినాధ సుబ్రమణ్యం, ఉప్పలగుప్తం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అరిగెల నానాజీ, మాజీ హాస్పటల్ అభివృద్ధి చైర్మన్ చిక్కం పెద్దబ్బులు ,గ్రామ కమిటీ అధ్యక్షులు చిక్కం కాసు, చీకట్ల యేసు,చప్పిడి నాగేశ్వరరావు,దొంగ శ్రీను,రవణం మధు , మధుర ప్రతాప్, గుబ్బల శ్రీనివాసరావు, కడలి శ్రీను, గాలి దేవర సురేష్ కుమార్,యనమదల చిన్న, చప్పిడి కిరణ్, యల్లమిల్లి శ్రీను,రాయుడు రాజు, కొప్పిశెట్టి అన్నవరం, బొక్క బుజ్జి, గుత్తుల సూరిబాబు, సలాది శ్రీనివాసరావు, గుత్తుల నాగరాజు, వాసంశెట్టి శ్రీనివాసరావు, చేట్ల, విద్యాసాగర్, గుత్తుల సూర్య, కట్ట బాబి, సలాది శివ, తదితరులు పాల్గొన్నారు.



# నేటి నుండి శ్రీ రాట్నాలమ్మ తల్లి అమ్మవారి ఉత్సవాలు


◆ 12వ తేదీ నుండి 16వ తేదీ వరకు శ్రీ రాట్నాలమ్మ అమ్మవారి తిరునాళ్ల మహోత్సవ వేడుకలు

**దెందులూరు ఏప్రియల్ 11 నవభూమి :**ఉత్సవాలను ప్రారంభించనున్న దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్. ఆలయ కమిటీ చైర్మన్ మన్నె శ్రీనివాసరావు దంపతులు పెదవేగి మండలం రాట్నాలకుంట గ్రామంలో వెలసిన శ్రీ రాట్నాలమ్మ వారి తిరునాళ్ల మహోత్సవ వేడుకలకు ఆలయ కార్యనిర్వహక అధికారి నల్లూరి సతీష్ కుమార్ ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ ఉత్సవాలను దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్. ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ యాదవ్ లు 12వ తేదీన ఉదయం 4:30కు హస్తా నక్షత్ర యుక్త కుంభ లగ్నం నందు శ్రీ రాట్నాలమ్మ తిరుణాల ఉత్సవములు పాంచాహ్నిక దీక్షతో శ్రీ మన్నే శ్రీనివాసరావు శ్రీమతి శివ పార్వతి దంపతులచే కలిసస్థాపన గావించి అత్యంత వైభవంగా అమ్మవారి ఉత్సవాలను దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ ఎంపీ మహేష్ యాదవ్ చేతుల మీదుగా ప్రారంభించడం జరుగుతుందని శ్రీ రాట్నాలమ్మ ఆలయ ఈవో కార్యనిర్వాహక అధికారి నల్లూరి సతీష్ కుమార్ తెలిపారు. 13వ తేదీన శ్రీ మహాలక్ష్మి దేవి అవతారంలోనూ అలంకరణ ఉంటుందని ఆదివారం రాత్రి సినీ నటులు భానుచందర్ శ్రీ సాయి కిరణ్ పాల్గొంటారని తెలిపారు. 14వ తేదీ సోమవారం శ్రీ సరస్వతీ దేవి అలంకారం చేయడం జరుగుతుందని సోమవారం రాత్రి సుప్రీం ఆర్కెస్ట్రా వారిచే సినీ మ్యూజికల్ నైట్ ను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జయవారం శ్రీ కనకదుర్గ దేవి అవతారంలో దర్శనమిస్తుందని ఉదయం 8 గంటల నుండి అమ్మవారిని గ్రామోత్సవం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు రాత్రి సినీ సింగర్ ఉమా నేహా కాంబినేషన్లో రాక్ స్టార్ ఈవెంట్ వారిచే సినీ మ్యూజికల్ నైట్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. 16వ తేదీ బుధవారం రాజరాజేశ్వరి దేవి అలంకరణములో అమ్మవారు ఉంటుందని బుధవారం శ్రీ గంగా పార్వతీ సమేత రామలింగేశ్వర స్వామి శాంతి కళ్యాణం నిర్వహించడం జరుగుతుందని అనంతరం ఉదయం భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందనిరాత్రి శ్రీ రాజరాజేశ్వరి నాట్యమండలి వారిచే సత్య హరిచంద్ర నాటకం నిర్వహిస్తున్నామని కార్యనిర్వాహక అధికారి నెల్లూరు సతీష్ కుమార్. మరియు ఉత్సవ కమిటీ సభ్యులు మన్నే శ్రీనివాసరావు చైర్మన్. పామర్తి నాగమణి భూషణం. బొద్దు నాగప్రసాద్ దుర్గం చిట్టియ్య, విడుదల విజయలక్ష్మి రామచంద్రరావు. గద్దం వాసుదేవరావు. ఉప్పలపాడు విజయలక్ష్మి గోపి కిషోర్. అంగిరేకుల శ్యామల నాగేశ్వరరావు. కరెండ్ల సత్యనారాయణ. మల్లెంపల్లి నాగ తిరుపతమ్మ సత్యనారాయణ. మెనుగు సత్యనారాయణ.పెద్దిశెట్టి గంగా రాజు.పామర్తి శ్రీనివాసరావు లు సభ్యులు ఆలయ కార్య నిర్వహణ అధికారి నల్లూరు సతీష్ కుమార్ ఏవో సత్యనారాయణ తెలిపారు



## ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి వేడుకలు





**పెద్దకడబూరు ఏప్రిల్ 11 నవభూమి:**పెద్దకడబూరు మండల కేంద్రంలోనూ అలాగే మండల పరిధిలో ఉన్నటువంటి జాలవాడి గ్రామంలో టిడిపి నాయకులు బీఎస్పీ నాయకులు ఎమ్మార్పీఎస్ నాయకులు ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే 1908 వ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు.అనంతరం వారు మాట్లాడుతూ బహుజనుల అభ్యున్నతికి మహిళా సాధికారిక సామాజిక రుగ్మతలను రూపుమాపడానికి అలుపెరుగని పోరాటం చేసిన గొప్ప సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిబా పూలే అని అన్నారు.అలాగే 1827 ఏప్రిల్ 11వ తేదీన మహారాష్ట్రలోని పూణేలో జన్మించి సామాజికంగా తక్కువగా భావించబడే మాలి కులానికి చెందినవారు బాల్యం నుంచి వివక్షను ఎదుర్కొన్నప్పటికీ చదువుకునే అవకాశం పొందారు. కులవ్యక్షతలు ఎదుర్కొంటున్న అనుభవాలే ఆయనను అసమానతులను అనిచవేసేందుకు ప్రేరేపించాయని కుల నిర్మూలన కోసం పూర్తిస్థాయిలో కృషి చేసిన గొప్ప మానవతవాదని ఆయన అన్నారు సామాజిక న్యాయము,మహిళా సాధికారత కొరకు ఉద్యమాలు నడిపిన ధీరుడు,ప్రతి ఒక్కరూ చదువుకోవాలని విద్యనే ఆయుధంగా మలుచుకోవాలని సాటి చెప్పిన యోధుడు,కుల వివక్షతను నిర్మూలించి అందరికీ సమానత్వాన్ని నెలకొల్పే విధంగా పోరాటం చేసిన యోధుడు ఈ మహా నాయకుడిని స్మరించు కున్నారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఎంఆర్పిఎస్ నాయకులు బిఎస్పి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జ్యోతిరావు పూలే 198వ జయంతి వేడుకలు

### మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాల నరసన్న



**ఎమ్మిగనూరు, ఏప్రిల్ 11(నవభూమి) న్యూస్:** ఎమ్మిగనూరు పట్టణ కేంద్రంలోని సంజీవయ్య నగర్ ప్రాథమిక స్కూల్ ఆవరణం నందు మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరసన్న ఆధ్వర్యంలో ఘనంగా జ్యోతిరావు పూలే 198వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాల నరసన్న మాట్లాడుతూ, మహాత్మా జ్యోతిబా పూలే మహారాష్ట్రకు చెందిన ప్రసిద్ధ భారతీయ సంఘ సంస్కర్త, కార్యకర్త మరియు రచయిత. ఏప్రిల్ 11, 1827న పూణేలో జన్మించిన అతను తోటమాలి వర్గమైన మాలి కులానికి చెందినవాడు. అతని పని విద్య, సామాజిక న్యాయం మరియు సమానత్వాన్ని ప్రోత్సహించడంపై దృష్టి సారించింది.మహిళల విద్య,పూలే భారతదేశంలో మహిళా విద్యకు మార్గదర్శకత్వం వహించారు, 1848లో తన భార్య సావిత్రిబాయి పూలేతో కలిసి బాలికల కోసం మొదటి పాఠశాలను ప్రారంభించారు.

అట్టడుగు వర్గాలకు సమాన హక్కులు మరియు అవకాశాల కోసం వాదిస్తూ కుల వ్యవస్థను సవాలు చేశాడు. సామాజిక సమానత్వం, న్యాయం మరియు మానవ గౌరవాన్ని ప్రోత్సహించడానికి 1873లో పూలే ఈ సంస్థను స్థాపించారు. పూలే యొక్క పని భారతీయ సమాజంపై తీవ్ర ప్రభావాన్ని ఇస్తూ అంబేద్కర్ వంటి భావితరాల సంఘ సంస్కర్తలకు స్ఫూర్తినిచ్చింది. అంబేద్కర్ విద్యా సామాజిక అస అసమాన తల పైన ఆయన చూపిన ప్రాధాన్యత సమకాలీన సామాజిక ఉద్యమాలను ప్రభావితం చేస్తూనే ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ ఐక్యవేదిక సంఘం నాయకులు రామచంద్ర, బీసీ బతకన్నా, బీసీ నరసింహులు, ఐ ఎఫ్ టి యు నాయకులు అనీఫ్, ఏసేపు, జయన్న, ప్రాథమిక స్కూల్ హెచ్ఎం వీరన్న తదితరాలు పాల్గొన్నారు.

## పుట్టా సుబ్బరావమ్మ చిత్రపటానికి నివాళులు అర్పించిన తాండ్ర సాంబశివరావు

**బాపట్ల - నవభూమి :** బాపట్ల అసోసియేషన్ ఉపాధ్యక్షులు పుట్టా ఆది శేషా రెడ్డి అమ్మగారు స్వర్గీయ పుట్టా సుబ్బరావమ్మ మొదటి సంవత్సరీకం సందర్భంగా బాపట్ల మండలం పోతురాజు కొత్త పాలెం గ్రామంలో జరిగిన సంస్మరణ సభా కార్యక్రమంలో పాల్గొని స్వర్గీయ పుట్టా సుబ్బరావమ్మ చిత్రపటానికి నివాళులు అర్పించిన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు. నివాళులు అర్పించిన వారిలో సుంకర శేషగిరిరావు, తోట దుర్గా రావు, ఆసోది రామకృష్ణా రెడ్డి, పువ్వాడ యల్లమంద, సి హెచ్ వి కృష్ణా రావు, బక్క రామకృష్ణా రెడ్డి, డి వెంకటేశ్వర్లు, రుక్మధర రావు, బాలా వెంకట కృష్ణా రెడ్డి, బసివి రెడ్డి, కోకి ధర్మా రెడ్డి, నాగరాజు మొదలగు మాజీ సైనికులు పాల్గొన్నారు.



# నవభూమి

www.navabhoomi.in




# బీసీలకు 52 శాతం రిజర్వేషన్ కల్పించాలి




బాపట్ల – నవభూమి : బీసీలకు 52 పర్సంటేజ్ రిజర్వేషన్ కల్పించాలని బహుజన సమాజ్ పార్టీ,బీసీ సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో బీసీ రణభేరి కార్యక్రమం జరిగింది. బీఎస్పీ జిల్లా అధ్యక్షులు కాగిత కోటేశ్వరావు మాట్లాడుతూ అన్ని రంగాల్లోనూ బీసీలను ద్రోహం చేస్తున్నారని బిజెపి కాంగ్రెస్ టిడిపి వైసీపీ పార్టీలను తీవ్రంగా విమర్శించారు. బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కోఆర్డినేటర్ బక్క పరంజ్యోతి మాట్లాడుతూ బహుజన సమాజ్ పార్టీ గత ఎలక్షన్లలో బీసీలకు 52శాతం సీట్లు కేటాయించడం జరిగిందన్నారు. నియోజకవర్గం ఇన్చార్జి గుదే రాజారావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం కూడా బీసీలను అణగదొక్కే విధంగా చూస్తుందని ఆయన దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ బాపట్ల జిల్లా ఇన్చార్జి సిర్ర భగత్‌సింగ్, సీనియర్ మహిళ నాయకురాలు సంతమ్మ, చీరాల నియోజకవర్గ ఇన్చార్జ్ కాటిమార్కు. చీరాల నియోజకవర్గ అధ్యక్షులు గొర్రెపాటి రవికుమార్. బీసీ సమన్వయ కమిటీ జిల్లా చైర్మన్ ఉప్పాడ మురళి. బిసి సమన్వయ కమిటీ జిల్లా మహిళా చైర్మన్ వెంకటేశ్వరమ్మ. బుర్ల సాంబశివరావు బీసీ సమన్వయ కమిటీ జిల్లా అధికార ప్రతినిధి. బూదాల సుబ్బారావు గారు అధికార ప్రతినిధి. చిట్టి మాల సంగీతరావు గారు బహుజన సమాజ్ పార్టీ జిల్లా ఇంచార్జి బాపట్ల. త్రిబుల్ సి క్రిస్టియన్ కోఆర్డినేటర్ కౌన్సిల్ దయమ్మ, స్టేట్ కోఆర్డినేటర్ డానియల్ పాస్టర్ తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా జ్యోతిరావు పూలే ఘన నివాళి



బాపట్ల – నవభూమి : డాక్టర్ మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన బాపట్ల జిల్లా ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారి గంగాధర్ గౌడ్ , బాపట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి. పి.గ్లోరియా ,మునిసిపల్ కమిషనర్జి రఘునాధ రెడ్డి , తహసీల్దార్ షేక్ సలీమా తదితరులు పాల్గొన్నారు.

## కోన ప్రీమియర్ లీగ్ విజేత చిన్న పులుగువారిపాలెం





బాపట్ల – నవభూమి : కర్లపాలెం మండలం నర్రావారిపాలెం గ్రామంలో గత కొన్ని రోజుల నుంచి జరుగుతున్న కోన ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ శుక్రవారం ముగిసింది. చిన్న పులుగువారిపాలెం జట్టు నర్రవారిపాలెం జట్టుపై 4 పరుగులు తేడాతో విజయం సాధించింది. దీంతో మొదటి బహుమతిని కైవసం చేసుకుంది. మొదటి బ్యాటింగ్ చేసిన చినపులుగువారి పాలెం జట్టు నిర్ణీత 10 ఓవర్లకు 103 సాధించారు. అనంతరం బ్యాటింగ్ ప్రారంభించిన నర్రవారిపాలెం జట్టు నిర్ణీత 10 ఓవర్లలో 101 పరుగు సాధించారు. ఎంతో ఉత్కంఠ భరితంగా సాగిన ఈ మ్యాచ్ ఆఖరికి విజయం చిన పులుగువారిపాలెం జట్టును వరించింది. మూడవ బహుమతిని పేరలి జట్టు సాధించింది. ఈ టోర్నమెంట్లో మ్యాన్ ఆఫ్ ది సిరీస్ గా ఆట్ల ఉర్లరెడ్డి, బెస్ట్ బ్యాట్స్మెన్ గా పేరలికి చెందిన జోసెఫ్, బెస్ట్ బౌలర్ గా శశి, బెస్ట్ ఆల్ రౌండర్ గా యల్లావుల వంశీకృష్ణ వ్యక్తిగత బహుమతులు అందుకున్నారు. ఈ సందర్భంగా పాల్గొన్న ఎంపీపీ యారం వనజ, మండల కన్వీనర్ ఏడుకొండలు, పిట్టలవానిపాలెం కన్వీనర్ లీల శ్రీనివాస్ రెడ్డి, బండ్లమ్మ తల్లి దేవస్థానం మాజీ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, మార్పు బెనర్జీ, మార్పు రత్నం విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ టోర్నమెంట్ కు మొదటి బహుమతిని ప్రముఖ వ్యాపారవేత్త, భవిష్యత్తు నాయకుడు కోన నిఖిల్, రెండవ బహుమతిని మార్పు బెనర్జీ, మూడో బహుమతి యల్లావుల శ్రీనివాసరావు అందజేశారు. అలాగే వ్యక్తిగత బహుమతులను నర్రా సుబ్బారావు, మరక రాజు, నర్ర గోపి, మరక మాధవ గోపి, నర్రా నాగరాజు అందజేశారు. దబ్బా కుట్టి అక్కల వెంకయ్య స్వామి యల్లవుల మణికంఠ, యల్లావుల అంకమ్మ, నర్ర మణికంఠ వ్యవహరించారు.


## సరస్వతమ్మ మృతి పట్ల ఎమ్మెల్యే ఏలూరి సంతాపం



గొనసపూడి, ఏప్రిల్ 11 (నవభూమి) ప్రముఖ పారిశ్రామికవేత్త విక్రమ్ నారాయణ నాయనమ్మ విక్రమ్ సరస్వతమ్మ మృతి పట్ల ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సంతాపం తెలిపారు. ఆమె మరణం పట్ల ఎమ్మెల్యే ఏలూరి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. సరస్వతమ్మ మృతి కుటుంబ సభ్యులకు తీరని లోటు అన్నారు. గ్రామ,సమాజ అభివృద్ధికి సరస్వతమ్మ కృషి మరువలేనిదన్నారు.ఆమె కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే ఏలూరి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆమె పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని, ఆమె కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుడుని ప్రార్థించారు.

## బీసీల అభ్యున్నతికి కృషి చేసిన పూలే

బాపట్ల – నవభూమి : బీసీల అభ్యున్నతికి ఎనలేని కృషి చేసిన జ్యోతిరావు పూలే చిరస్థాయుడని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు బాపట్ల రవికుమార్ పేర్కొన్నారు.జ్యోతిబా పూలే జయంతిని పురస్కరించుకొని పట్టణ చీలు రోడ్డు కూడలిలోని ఆయన విగ్రహానికి బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పలువురు నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంఈఓ కార్యాలయంలో రోడ్డులోని పూలే దంపతుల విగ్రహాలకు బాపట్ల నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కంకణాల బాలమ్మ పూలమాలలు వేసి నివాళులర్పించారు.కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు మద్దిబోయిన తాతయ్య, బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి మారం రవికుమార్,పట్టణ యువజన అధ్యక్షుడు ఉప్పలదిన్నే గోపీనాథ్,కంకణాల రాంబాబు ప్రత్తిపాటి సాయి,కృష్ణ చైతన్య,సుబ్బారావు,మహేష్,మారుతి తదితరులు పాల్గొన్నారు.



### పలు వార్డుల పర్యటించిన

# మున్సిపల్ కమిషనర్ జి . రఘునాథరెడ్డి







బాపట్ల – నవభూమి : బాపట్ల పురపాలక సంఘ పరిధిలో పలు వార్డుల నందు శుక్రవారం ఉదయం మునిసిపల్ కమిషనర్ జి.రఘునాథరెడ్డి పర్యటించారు. పోలేరమ్మ గుడి ప్రధాన రహదారి వద్ద పారిశుద్ధ్య పనితీరును స్వయంగా తిరిగి పరిశీలించారు. సచివాలయ పారిశుద్ధ్య కార్యదర్శులతో మాట్లాడుతూ వారి వారి సచివాలయ పరిధిలోని ప్రాంతాలలో ప్రతిరోజు పర్యటించి పనితీరును గురించి స్వయంగా తెలుసుకోవాలని ఆదేశించారు. గృహ యజమానుల వద్ద నుండి తడి చెత్త,పొడి చెత్త , హానికర వ్యర్థాలుగా వేరు చేసిన తదుపరి మాత్రమే సేకరించాలని అన్నారు హెూమ్ కంపోస్టింగ్ విధానంపై ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. నేను వార్డుల నందు స్వయంగా పర్యటించినప్పుడు పారిశుద్ధ్య విషయంలో లోపాలు ఉంటే ఉపేక్షించేది లేదన్నారు. రెండవ వార్డు చాకలి పాలెం వద్ద చేస్తున్న ప్రత్యేక డ్రైనేజీ పూడిక తీత పనులను స్వయంగా పరిశీలించారు. పూడిక తీత పనులను వేగవంతం చేయాలని అక్కడ ఉన్న సిబ్బందికి కొన్ని సూచనలు చేశారు.9వ మూర్తి నగరం వద్ద గల పురపాలక సంఘ మంచినీటి చెరువును పరిశీలించారు. నీరు రంగు మారి రావడం గురించి సాంకేతిక సిబ్బందితో మాట్లాడారు. స్వచ్ఛమైన త్రాగు నీరు సరఫరా చేయు విషయమై ఇంజనీరింగ్ విభాగ అధికారులకు కొన్ని సూచనలు చేశారు. అనంతరం పట్టణ త్రాగునీటి శుద్ధి కర్మాగారాన్ని స్వయంగా పరిశీలించారు. ఎప్పటికప్పుడు కర్మాగార బెడ్లను శుభ్రపరచాలని, త్రాగునీరు సరఫరా చేసే ముందు అన్ని సాంకేతిక పరీక్షలు నిర్వహించిన తరువాత మాత్రమే సరఫరా చేయాలని సిబ్బందికి సూచించారు. తదుపరి సూర్యలంక రోడ్డులోని అన్న క్యాంటీన్ ను పరిశీలించారు. క్యాంటీన్ పరిసరాలను ఎప్పుడు పరిశుభ్రంగా ఉంచి స్వచ్ఛమైన త్రాగునీరు ప్రజలకు అందుబాటులో ఉంచాలని క్యాంటీన్ సూపర్వైజర్ కొన్ని సూచనలు చేశారు.అనంతరం జి. బి. సి. రోడ్డు యాదవ పాలెం ఎదురుగా గల ప్రధాన రహదారి ప్రక్కన డోజర్ తో శుభ్రపరిచే పనులను స్వయంగా దగ్గరుండి పరిశీలించారు. ఈ పర్యటనలో వారి వెంట శానిటరీ ఇన్స్పెక్టర్లు .సి. హెచ్.కరుణా, .డి.శ్రీనివాసరావు , పురపాలక సంఘ సిబ్బంది మరియు సచివాలయ సిబ్బంది ఉన్నారు.

### జ్యోతిరావు పూలే ఆదర్శంగా

# రాష్ట్రంలో కస్తూర్భా బాలికా విద్యాలయాలు

◆ అద్దంకి నియోజకవర్గ పరిధిలో రూ.3 కోట్లతో రెండు విద్యాలయాల నిర్మాణం ◆ ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్

◆ బాలికల విద్యకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోంది ◆ ప్రైవేటు స్కూల్స్ కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి








అద్దంకి, ఏప్రిల్ 11 (నవభూమి) దశాబ్దాల క్రితమే మహిళల విద్య కొరకు అలుపెరగని పోరాటం చేసిన జ్యోతీరావు పూలే, సావిత్రీబాయిల ఆదర్శంగా రాష్ట్ర వ్యాప్తంగా కస్తూర్భా గాంధీ బాలికా విద్యాలయాలను ఏర్పాటు చేస్తున్నామని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. అద్దంకి నియోజకవర్గంలోని బల్లికురవ, ఏల్చూరులలో కస్తూర్భా గాంధీ బాలికా విద్యాలయాలకు మంత్రి గొట్టిపాటి శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అద్దంకి నియోజకవర్గ పరిధిలో సుమారు రూ.3 కోట్లతో రెండు బాలికల విద్యాలయాను నిర్మిస్తున్నామని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత బాలికల విద్య పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించినట్లు స్పష్టం చేశారు. ఆరు నెలల వ్యవధిలోనే విద్యాలయాల నిర్మాణాలను పూర్తి చేసి విద్యార్థినిలకు అందుబాటులోకి తీసుకు వస్తామని మంత్రి ప్రకటించారు. రాష్ట్రంలో పాఠశాల విద్యకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని వెల్లడించారు. వైసీపీ ప్రభుత్వం విద్యను పేదలకు దూరం చేయడమే కాకుండా నిధుల దుర్వినియోగానికి పాల్పడిందని మంత్రి గొట్టిపాటి ఆరోపించారు. గత ప్రభుత్వ హయాంలో కస్తూర్భా విద్యాలయాల్లో కనీస సౌకర్యాలు లేక విద్యార్థినిలు ఇబ్బందులు పడ్డారని తెలిపారు. అదే విధంగా వైసీపీ ప్రభుత్వం దాదాపు 12,000 మంది పైగా విద్యార్థులు పాఠశాల విద్యకు దూరమై, డ్రాపవుట్స్ గా మిగిలారని మంత్రి గొట్టిపాటి ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాథమిక హక్కు అయిన విద్యను అందరికీ అందించే లక్ష్యంతో మంత్రి నారా లోకేష్ ప్రణాళికలు రూపొందించారని వివరించారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేటు స్కూల్స్ కు ధీటుగా అభివృద్ధి చేసేందుకు మంత్రి లోకేష్ నిధులు మంజూరు చేస్తున్నారని వివరించారు. అదే విధంగా దాతల సహకారంతో కస్తూర్భా విద్యాలయాల బాలికలకు నాణ్యమైన విద్యతో పాటు మౌలిక వసతులు ఏర్పాటు చేస్తున్నట్లు గొట్టిపాటి వెల్లడించారు.రైతులకు వ్యవసాయ పనిముట్ల పంపిణీ రాయితీ వ్యవసాయ పనిముట్లతో అన్నదాతకు ఆర్థిక చేయూత లభిస్తుందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. బాపట్ల జిల్లా బల్లికురవ మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం నాడు ప్రజా వేదిక నిర్వహించిన మంత్రి... ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. వారి సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ప్రజా వేదిక ద్వారా వచ్చిన విజ్ఞప్తులును వెంటనే పరిష్కరించాలని.. అక్కడికక్కడే సంబంధిత అధికారులకు ఆయన ఆదేశాలు జారీ చేశారు. స్థానిక రైతులకు వ్యవసాయ పరికరాలను మంత్రి గొట్టిపాటి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత రైతులకు ఎంతో ఉపయుక్తమైన ఆదరణ పథకాన్ని రద్దు చేసిందని గుర్తు చేశారు. ఉపాధి హామీ చట్టంలోనూ అవినీతికి పాల్పడిన వైసీపీ నేతలు పేదల నోళ్ళు కొట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే ఆదరణ పథకాన్ని పునరుద్ధరించిందన్నారు. అదే విధంగా ఉపాధి హామీ చట్టాన్నిపటిష్టంగా అమలు చేస్తున్నామని మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు. కార్యక్రమంలో కూటమి నేతలతో పాటు వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.



### వేసవిలో మంచి నీరు అందించడంలో

# అధికారులు విఫలం

◆ రంగు మారిన నీటితో ప్రజల అవస్థలు ◆ ఎక్కడ చూసిన మంచినీటి పైపు లీకేజీలు వృధాగా పోతున్న మంచినీరు

◆ మంచినీటి ఫిల్టరేషన్ ట్యాంక్ పరిశీలన ◆ సిపిఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ





బాపట్ల – నవభూమి : వేసవి కాలంలో బాపట్ల ప్రజలకి మంచి నీటిని అందించడంలో అధికారులు విఫలం అయ్యారని సిపిఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ తెలిపారు.గత నాలుగు రోజుల నుంచి పట్టణంలో వివిధ కాలనీలలో కలుషితం అయినా నీటిని అందిస్తున్నారని శుక్రవారం పూర్తి మంచి నీరు సరఫరా నిలిపివేశారన్నారు.బాపట్ల పట్టణంలోనిలోని సమ్మర్ స్టోరేజ్ ట్యాంకును,మంచినీటి ఫిల్టరేషన్ ట్యాంక్‌ను భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా సమితి నాయకులు పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వేసవి సమయంలో మంచినీటి సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని,పరిశుభ్రమైన త్రాగు నీరు అందించాలి ఎప్పటికప్పుడు అధికారులను ప్రజా ప్రతినిధులను కోరుతున్నప్పటికీ మంచినీటిని అందించడంలో పూర్తిగా విఫలమయ్యారన్నారు.వేసవి సమయంలో మంచినీరు సకాలంలో అందించకపోవడం వలన కొన్ని కాలనీలలోనే ప్రజలు మంచినీటి దాహార్తితో విలవిలలా డుతున్నార న్నారు.బాపట్ల పట్టణంలో పెరుగు తున్నటువంటి జనాభాకి అనుగు ణంగా మంచినీరు సకాలంలో అందించలేకపోవడం చాలి,చాలని మంచినీటి చెరువు ఎప్పుడో నిర్మించిన అయిందని మంచినీటి చెరువు వలన ప్రజలకి పూర్తిస్థాయిలో మంచినీరు అందించలేకపోతున్నారన్నారు.వేసవిలో నీటి సరఫరా సమస్యలు ఉండకుండా సజావుగా చేయాలని,పరీక్షలు చేసిన క్లోరినేషన్ చేసిన మంచి త్రాగు నీరు ప్రజలకు అందించాలన్నారు.కలుషిత త్రాగు నీటి వలన అనారోగ్యం పాలు కాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.నీటి సరఫరాలో పైపుల లీకేజీలు పర్యవేక్షించి వాటిని సరిచేయాలన్నారు.ఎక్కడా కూడా నీరు కలుషితం కాకుండా చూసుకోవాలన్నారు. గ్రామీణ పట్టణ ప్రాంతాలలో ఎక్కడా కూడా నీటి సమస్య లేకుండా చూడాలన్నారు.ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు నిర్లక్ష్యం వీడి ప్రజలకు స్వచ్ఛమైన మంచినీటిని సకాలంలో అందించడానికి తగిన చర్యలు తీసుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ తరఫున డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ నాయకులు ముత్తిరెడ్డి నాగేశ్వరరావు,ముత్తిరెడ్డి శ్రీనివాసరావు,బక్క వెంకట రామకృష్ణారెడ్డి,మామిడి బత్తుల అశోక్,కాంగ్రెస్ పార్టీ నాయకులు దోనేపూడి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ వింజం దొరసానమ్మ మెమోరియల్ ట్రస్టు సేవలు భేష్


### కార్యాలయాన్ని ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే మేకపాటి





ఆత్మకూరు నవభూమి :వేద బడుగు బలహీన వర్గాలను ఆదుకోవాలన్న ఉద్దేశంతో ఏర్పాటు అయిన స్వర్గీయ డాక్టర్ వింజం దొరసానమ్మ మెమోరియల్ ట్రస్ట్ ద్వారా పేదలకు చేస్తున్న సేవలు అభినందనీయమని మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రం రెడ్డి మాజీ జడ్పీ చైర్మన్ బొమ్మి రెడ్డి రాఘవేంద్ర రెడ్డి లు తెలిపారు.ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని జెఆర్ పేటలో ఇటివల నూతనంగా నిర్మించిన డాక్టర్ వింజం దొరసానమ్మ మెమోరియల్ ట్రస్టు కార్యాలయాన్ని ఆత్మకూరు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి గురువారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ట్రస్టు కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఆయన ట్రస్టు నిర్వాహకులు, వైఎస్సార్సీపీ డాక్టర్ వింగ్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ జాగర్లమూడి ప్రణీత్ ..హారిక దంపతులకు శుభాభినందనలు తెలిపారు.పేదలకు తమ వంతుగా సహాయ సహకారాలు అందించేందుకు ఏర్పాటు చేసిన ఈ ట్రస్టు ద్వారా సేవా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రణీత్ , డాక్టర్ హారిక దంపతులు మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డిని, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డిలను శాలువాల తో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ట్రస్టు ప్రారంభోత్సవ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## గవర్నర్ అబ్దుల్ నజీర్‌ని కలిసిన జిల్లా కలెక్టర్ వెంకట మురళి



బాపట్ల – నవభూమి : రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ వ్యక్తిగత పర్యటన నిమిత్తం శుక్రవారం బాపట్ల జిల్లాలోని వాడరేవుకు విచ్చేశారు.వాడరేవులోని ఐటీసీ గెస్ట్ హౌస్ వద్ద జిల్లా కలెక్టర్ జె వెంకటమురళి గవర్నర్‌ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి సాదరంగా ఆహ్వానం పలికారు.జిల్లాలోని పరిస్థితులు పర్యాటక రంగంపై చర్చించుకున్నట్లు తెలిసింది.

## బహుజన బాంధవుడు జ్యోతిరావు పూలే

### మాజీ సైనిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు



బాపట్ల – నవభూమి : ప్రముఖ సంఘ సంస్కర్త, బడుగు బలహీన వర్గాల దీనజన భాందవుడు, కుల నిర్మూలన పోరాట యోధుడు మహిళాభ్యుదయం కోసం పాటుబడిన కృషీవలుడు స్వర్గీయ జ్యోతిరావు పూలే అని మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు తాండ్ర సాంబశివరావు తెలిపారు. పూలే జయంతి సందర్భంగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం తరుపున జ్యోతిరావు పూలే వారి ధర్మపత్ని సావిత్రీబాయి పూలే ల విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనమైన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఉమ్మడి గుంటూరు జిల్లా కో ఆర్డినేషన్ కమిటీ అధ్యక్షులు సుంకర శేషగిరి రావు, బాపట్ల జాయింట్ సెక్రటరీ ఆసోది రామకృష్ణా రెడ్డి, సీనియర్ మాజీ సైనికులు కృష్ణా రావు, పసుపులేటి ప్రసాద్, వల్లూరి భావన్నారాయణ, రుక్మధరారావు, డి వెంకటేశ్వర్లు, పర్వత రెడ్డి రామాంజనేయులు, కోకి ధర్మా రెడ్డి మాజీ సైనికులు పాల్గొన్నారు.

## నీ భార్యతో వెళ్లొద్దంటూ ప్రియుడిపై పెట్రోల్ పోసి ఆత్మహత్యాయత్నం

### ఇరువురికి తీవ్రగాయాలు గుంటూరు తరలింపు



బాపట్ల – నవభూమి : మీరు నన్ను వదిలి వెళ్ళటానికి లేదు మీరు నాతోనే ఉండాలి నీ భార్యను వాళ్ళ బంధువులతో ఆసుపత్రికి వెళ్ళనివ్వండి అంటూ ప్రియుడు పై గొడవ పెట్టుకుని పెట్రోలు పోసి తాను పెట్రోల్ పోసుకొని నుప్పి పెట్టి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన బాపట్లలో శుక్రవారం జరిగింది.రైల్వే ఉద్యోగం అనంతరం బాపట్ల రైల్వే స్టేషన్ ఎదురు తులాబందుల లక్ష్మీనారాయణ ఐ ఆర్ టి ఎస్ సెంటర్ పెట్టుకున్నాడు. ఈయనకు పట్టణానికి చెందిన నల్లమోతు మాధవితో పరిచయం ఏర్పడి పరిచయం కాస్త ప్రేమగా మారి అక్రమ సంబంధం వరకు సాగింది. లక్ష్మీనారాయణ అతని భార్య అరుణాదేవి కళ్ళకు అపరేషన్ చేయించేందుకు హైదరాబాదు తీసుకుని వెళ్లాలి. కానీ ప్రియురాలు నిరాకరించింది. అయినా ప్రియుడు నా భార్యకు ఆపరేషన్ చేయించాలి అని ఎంత చెప్పినా వినకపోవడంతో ఆవేశానికి గుర్రైన ప్రియురాలు పెట్రోల్ తెచ్చి అతని మీద పోసి ఆమెపై పోసుకుని నుప్పు పెట్టింది. ఇరువురికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు అప్రమత్తమై చికిత్స నిమిత్తం బాపట్ల ఏరియా వైద్యశాలకు తరలించారు. ఏరియా వైద్యశాలలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను బాపట్ల సీనియర్ సివిల్ జడ్జి పరామర్శించి స్టేట్మెంట్ రికార్డు చేశారు. ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన చికిత్స నిమిత్తం ఇరువురిని గుంటూరు తరలించారు. ఈ మేరకు పట్టణ పోలీసులు కేసు నమోదుచేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.